# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 2 సంచిక : 28 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శనివారం 3 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE : 28 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA SAT 3 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## గత ప్రభుత్వం 135 లక్షల టన్నుల చెత్త వదిలింది

- నెల్లూరులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ
- ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు హామీ
- కాలేజీలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన

- మిగతా 2లో

## బీసీలకు చంద్రబాబు మరోసారి వెన్నుపోటు పొడిచారు

- 34 శాతం రిజర్వేషన్ల జీవో కేవలం రాజకీయ గిమ్మిక్కేనని బొత్స విమర్శ
- చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగ సవరణకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్
- సుప్రీంకోర్టుకు వెళ్తామనడం బీసీలను మళ్లీ మోసగించడమేనని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు మరోసారి వెన్నుపోటు పొడిచారని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఈ జీవో న్యాయపరంగా నిలవదని తెలిసినా,

- మిగతా 2లో

## పరిశుభ్రత సామాజిక బాధ్యత..
## స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

- నెలకు ఒక రోజైనా పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపు
- పరిశుభ్రత ప్రభుత్వ బాధ్యతే కాదు, అది సామాజిక బాధ్యత అని స్పష్టీకరణ
- చెత్తను సంపదగా మార్చే కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కృష్ణా, గోదావరి నదులు కలుషితమయ్యాయని విమర్శ
- రాష్ట్రంలో వర్షపాత లోటుకు పారిశుద్ధ్య లోపాలు కూడా ఓ కారణమని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**పరిశుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛాంధ్ర సాధనలో ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ నెలకు ఒక్క రోజైనా తమ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలో జరిగిన "స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర" అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మనం అందించే నిజమైన ఆస్తి స్వచ్ఛాంధ్ర కార్యక్రమమేనని అన్నారు. కేవలం రోడ్లు శుభ్రంగా ఉంటే సరిపోదని, ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం చెత్తను ఒక సమస్యగా కాకుండా, సంపదగా చూస్తోందని, చెత్త నుంచి సంపద సృష్టించే

- మిగతా 2లో



## కరవుసీమ ఇకపై కనకసీమగా మారుతుంది

- మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన
- సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారన్న చంద్రబాబు
- మూడేళ్లలో 36 ప్రాజెక్టులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వ్యాఖ్య

**కరవుపీడిత రాయలసీమ తలరాతను, రూపురేఖలను మార్చేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను తీసుకొచ్చామని, ఈ ప్రాంతాన్ని ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'రాయలసీమ హార్టికల్చర్ హబ్', 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'లకు ఆయన శంకుస్థాపన చేశారు.**

**పెన్ పవర్ డెస్క్:**ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారని అన్నారు. రూ. లక్ష కోట్ల పెట్టుబడితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, కరవు సీమ ఇకపై కనకసీమగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. 2026 అక్టోబర్ 2వ తేదీ ఈ ప్రాంత చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అదనంగా ఆరు లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలను విస్తరిస్తామని, ఈ హబ్ ద్వారా పంటల ఉత్పత్తి, ధరల స్థిరీకరణ సాధ్యమవుతుందని

- మిగతా 2లో



### మీరు మా ఏపీ ముద్దుబిడ్డ"..
### అనంత్ అంబానీని ఆత్మీయ ఆలింగనం చేసుకున్న చంద్రబాబు

- నన్ను ఏపీ బిడ్డగా చూడాలంటూ అనంత్ అంబానీ భావోద్వేగ ప్రసంగం
- ఎమోషనల్ గా స్పందించిన చంద్రబాబు
- కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి నిర్మల, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- రాష్ట్ర అభివృద్ధిలో రిలయన్స్ భాగస్వామ్యం కావాలని సీఎం ఆకాంక్ష



## ఉచ్చు బిగిస్తున్న ఈడీ..
### వివేకా హత్య కేసులో కీలక పరిణామం

- వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డికి ఈడీ నోటీసులు
- ఈ నెల 14న విచారణకు హాజరుకావాలని స్పష్టీకరణ
- రూ.40 కోట్ల డీల్‌పై మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు
- గతంలో అవినాష్ రెడ్డి ఇంట్లో రూ.24 లక్షలు స్వాధీనం చేసుకున్న అధికారులు
- సీబీఐ ఛార్జిషీట్ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ

**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు, మనీలాండరింగ్ కోణంలో

- మిగతా 2లో

### పంజాబ్ సరిహద్దులో ఇద్దరు చొరబాటుదారులు
## హతం



- టార్న్ టారన్ జిల్లాలో చొరబాటు యత్నాన్ని భగ్నం చేసిన బీఎస్ఎఫ్

- మిగతా 2లో

- హెచ్చరికలు పట్టించుకోకపోవడంతో కాల్పులు జరిపిన దళాలు

## రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి

- రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు అంకురార్పణ
- మదనపల్లెలో శంకుస్థాపన చేసిన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- రైతులకు సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్న పవన్



**పెన్ పవర్ డెస్క్:**రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే ప్రాజెక్టుకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. మదనపల్లెలో 'రాయలసీమ రైజింగ్' పేరుతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... రూ. లక్ష కోట్ల పెట్టుబడితో చేపడుతున్న

- మిగతా 2లో



## హనుమాన్ చాలీసా చదివి ధైర్యం తెచ్చుకున్నా..
### మోదీతో వీడియోకాల్‌లో స్మిత్ భావోద్వేగం

**పెన్ పవర్ డెస్క్:** ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో జరిగిన హింసాత్మక ఘటనలో వీరోచితంగా పోరాడి గాయపడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్ ను ప్రధాని నరేంద్రమోదీ ఫోన్‌లో పరామర్శించారు. యూఏఈలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న మచ్చర్‌తో మోదీ వీడియో కాల్‌లో మాట్లాడారు. ఆయన అరోగ్య పరిస్థితి గురించి ప్రధాని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాక్‌పిట్‌లో తనకు ఎదురైన విపత్కర పరిస్థితి గురించి మోదీకి కెప్టెన్ స్మిత్

- మిగతా 2లో

## కండక్టర్‌గా సీఎం విజయ్..
### బస్సుల్లో మహిళలకు స్వయంగా టికెట్ల పంపిణీ..

- తమిళనాడులో మహిళల ఉచిత బస్సు పథకం 'వెట్రి పయనం' విస్తరణ
- గాంధీ జయంతి సందర్భంగా పథకాన్ని ప్రారంభించిన సీఎం విజయ్
- ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులకు కూడా వర్తించనున్న ఉచిత ప్రయాణం
- ఈ పథకంతో రోజుకు 84 లక్షల మంది మహిళలకు ప్రయోజనం
- మహిళలతో పాటు ట్రాన్స్‌జెండర్లకు కూడా ఈ పథకం వర్తింపు

- మిగతా 2లో



## ముంబైలో పోటాపోటీ నిరసనలు..
## సీజేపీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్స్ ' ఆందోళన

- సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ ముంబైలో కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన
- సీజేపీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్స్ ముంబై' గ్రూప్ కౌంటర్ నిరసన
- పోటాపోటీ ప్రదర్శనలతో ముంబైలో ఉద్రిక్త వాతావరణం
- సోషల్ మీడియాలోనూ ఇరువర్గాల మద్దతుదారుల మధ్య మాటల యుద్ధం
- భారీగా మోహరించిన పోలీసులు, భద్రతా బలగాలు

- మిగతా 2లో



## అతడి నిమజ్జనం ఇంకా మిగిలే ఉంది

- జ్ఞానూ 'విసర్జన్' జరగాలన్న ప్రకాశ్ రాజ్
- సర్ ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణ
- సీఈసీ వైదొలిగేంత వరకు పోరాడాలని పిలుపు

**పెన్ పవర్ డెస్క్:**ప్రముఖ నటుడు, సామాజిక కార్యకర్త ప్రకాశ్ రాజ్ మరోసారి తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. దేశంలో గణేశుడి నిమజ్జనం పూర్తయిందని, కానీ జ్ఞానూ నిమజ్జనం ఇంకా మిగిలే ఉందని సీఈసీని ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు.

- మిగతా 2లో






## ఎల్ నినోలో వసంతకాలం

దక్షిణార్ధ గోళంలో వసంతకాలం మొదలైంది. చిలీలోని అటకామా ఎడారి సైతం పూలతో కళకళలాడుతోంది. భూమిపై అత్యంత పొడి ప్రాంతాల్లో ఒకటిగా పేరొందిన ఈ ఎడారిలో ప్రస్తుతం ఎటుచూసినా రంగురంగుల పూలే కనిపిస్తున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. దీంతో ఎడారిలోని లక్షలాది విత్తనాలు, మొక్కల దుంపలు మొలకెత్తి పూలు పూశాయి. వాటిలో కొన్ని దశాబ్దాలుగా నేలలోనే నిద్రాణంగా ఉన్నాయి."ఇది అరుదైన అద్భుతం. ఇక్కడ 200కు పైగా మొక్కల జాతులు కనిపిస్తున్నాయి. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో పూలు పూసే తీరుతో పోలిస్తే ఈ దృశ్యం పూర్తిగా భిన్నం. అసాధారణమైనది" అని నేషనల్ ఫారెస్ట్ కార్పొరేషన్ (కోనాఫ్) రక్షిత ప్రాంతాల విభాగం అధిపతి జార్జ్ కారబాంటెస్ అసోసియేటెడ్ ప్రెస్‌తో చెప్పారు.పసిఫిక్ మహాసముద్రం, ఆండీస్ పర్వతాల మధ్య అటకామా ఎడారి విస్తరించి ఉంది. చిలీ ఉత్తర తీర ప్రాంతంలో సుమారు 1,600 కిలోమీటర్ల మేర వ్యాపించింది.

**చలికాలం నుంచి...**

చలికాలం నుంచి వసంతకాలంలోకి మారే సమయంలో ఇక్కడ పూలు పూయడం సాధారణమే. అయితే ఈ ఏడాది ఎడారిలోని గోధుమరంగు రాతి దిబ్బలు, ఇసుక మైదానాలు రంగురంగుల అడవి పూలతో నిండిపోయాయి. ఈ ప్రకృతి దృశ్యాన్ని స్థానికులు 'డియెసియెర్టో ఫ్లోరిడో' (పూలతో విరబూసిన ఎడారి) అని పిలుస్తారు."ఎడారి అంటే అంతా గోధుమరంగులోనే ఉంటుందని అనుకునేవాడిని. అదే నా మనసులో ఉన్న ఎడారి చిత్రం. ఇక్కడ భారీగా వర్షాలు కురిశాయని తెలుసు. అందమైన పచ్చదనాన్ని చూస్తానని భావించాను. కానీ ఇక్కడి దృశ్యం అద్భుతంగా ఉంది" అని చిలీలో పుట్టి, ఆస్ట్రేలియాలో జీవితమంతా గడిపిన 51 ఏళ్ల ఫెలిక్స్ బండా చెప్పారు. అటకామా ఎడారిని సందర్శించడం ఇదే తొలిసారి అని తెలిపారు.

**రికార్డు స్థాయి వర్షాలతో రంగుల హరివిల్లు...**

జులై, ఆగస్టు నెలల్లో చిలీలోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. 1950వ దశకంలో వర్షపాతం కొలతలు ప్రారంభించినప్పటి నుంచి కొన్ని ప్రాంతాల్లో ఇంత భారీ వర్షాలు ఎప్పుడూ నమోదు కాలేదు. ప్రపంచ ఉష్ణోగ్రతలు వేగంగా పెరిగేందుకు కారణమయ్యే 'సూపర్ ఎల్‌నినో' వాతావరణ పరిస్థితులు ఈ వర్షాలకు కారణమని శాస్త్ర వేత్తలు చెబుతున్నారు."వర్షపాతం నమోదుచేయడం ప్రారంభించినప్పటి నుంచి చూస్తే.. కొన్ని ప్రాంతాల్లో 160, 180, 190 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. పరిమాణం పరంగా ఇవి అత్యధిక గణాంకాలు" అని కోనాఫ్ అటకామా జీవవైవిధ్య పరిరక్షణ విభాగం అధిపతి, జీవశాస్త్రవేత్త సీజర్ పిజారో వివరించారు. ప్రస్తుతం చోటుచేసుకున్న ఈ పరిణామానికి కారణం 'సూపర్ ఎల్‌నినో' అని చెప్పారు.భారీ వర్షాల వల్ల చిలీలోని పలు ప్రాంతాల్లో వరదలు, తీవ్ర నష్టం సంభవించాయి. అయితే ఉత్తర ప్రాంతంలోని అటకామా ఎడారిలో మాత్రం పూలు విరబూసేందుకు ఈ వర్షాలు దోహదపడ్డాయి. ఈ ఏడాది సుమారు 17 వేల చదరపు కిలోమీటర్ల మేర ఎడారి పూలతో నిండిపోయినట్లు అంచనా వేస్తున్నారు. ఇది చిలీలో అత్యధిక జనాభా నివసించే శాంటియాగో మెట్రోపాలిటన్ ప్రాంతానికి దాదాపు సమానం.

**కోనాఫ్ అంచనాల ప్రకారం...**

1997 తర్వాత అత్యంత విస్తృతంగా, తీవ్రస్థాయిలో పూలు విరబూసిన ఏడాదిగా 2026 నిలవనుంది.భారీ వర్షాలతో ఎడారిలోని జీవ పదార్థం క్రియాశీలమైందని పిజారో వివరించారు. దీనిని 'జెర్మ్‌ప్లాసమ్'గా పిలుస్తారు. ఇందులో విత్తనాలు, దుంపలతో పాటు వివిధ అకశేరుకాలు, సరీసృపాల గుడ్లు కూడా ఉంటాయి. తగినంత తేమ లభించడంతో ఇవి తిరిగి జీవక్రియలను ప్రారంభించాయి.ఫలితంగా ఎడారిలో 200కు పైగా మొక్కలు, పూల జాతులు కనిపిస్తున్నాయి. ఎరుపు, పసుపు రంగుల్లో నాన్యుకాస్, ఊదా రంగులో రాక్ పర్స్‌లేన్, తెల్లని సుస్పిరోస్, నారింజ రంగులో టెర్సియోపెలోస్ పూలు ఎడారికి కొత్త అందాన్ని తెచ్చాయి. స్థానికంగా కనిపించే 'గర్రా డె లియోన్' అనే మొక్క కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కొండలు, మైదానాలు, లోయలు పూలతో నిండిపోయాయి."30 నుంచి 40 ఏళ్లుగా పచ్చదనం, పూలు కనిపించని కొండలు, పర్వత ప్రాంతాల్లోనూ ఇప్పుడు పూలు విరబూశాయి. ఎడారిలోని ఈ విత్తనాలు, ఇతర జీవ పదార్థాలు ఎన్నో ఏళ్ల పాటు, ఒక్కోసారి దశాబ్దాల పాటు నిద్రాణంగా ఉండగలవు. ఈ ఏడాది కొండలపై కనిపిస్తున్న దృశ్యాలే అందుకు నిదర్శనం" అని పిజారో చెప్పారు.

**పర్యాటకుల సందడి...**

అటకామా ఎడారిలో పూలు విరబూయడంతో దేశీయ, విదేశీ పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. జనసంచారం తక్కువగా ఉండే మారుమూల ప్రాంతాలకు వెళ్లి.. ఎడారి అంతటా విస్తరించిన లక్షలాది పూలను చూసి మురిసిపోతున్నారు. తీర ప్రాంతం నుంచి క్షితిజం వరకు పూలతో నిండిన దృశ్యాలను ఆస్వాదిస్తున్నారు.నవంబరులో ఈ ప్రకృతి దృశ్యం ముగిసేలోగా అటకామా ప్రాంతంలో దాదాపు 3 లక్షల రాత్రి బసలతో కూడిన పర్యటనలు నమోదవుతాయని జాతీయ పర్యాటక సచివాలయం అంచనా వేసింది. దీంతో ఈ సీజన్‌లో 'డియెసియెర్టో ఫ్లోరిడో' ఆ ప్రాంతంలోని ప్రధాన పర్యాటక ఆకర్షణల్లో ఒకటిగా నిలవనుంది.చిలీ మధ్య ప్రాంతంలోని కోల్‌చాగువా లోయలో ఉన్న శాంటా క్రూజ్ పట్టణానికి చెందిన చెఫ్ ఫ్రాంకో మోయా (37), తన ప్రేయసితో కలిసి అటకామా ఎడారిని సందర్శించారు. తన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా దాదాపు వెయ్యి కిలోమీటర్లు (620 మైళ్లు) ప్రయాణించి ఎడారిలోని పలు ప్రాంతాలను చుట్టివచ్చారు."ఇంతటి పొడి ప్రాంతంలో పూలు ఎలా పెరుగుతున్నాయో చూడటం ఆశ్చర్యం కలిగించింది. ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఈ దృశ్యం నిజంగా నన్ను ఆశ్చర్యపరిచింది" అని ఫ్రాంకో మోయా చెప్పారు.

## హనుమాన్ చాలీసా చదివి ధైర్యం తెచ్చుకున్నా..

- మొదటి పేజి తరువాయి

వివరించారు. "అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో మీరు చూపించిన సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలు అభినందనీయం. మీ ప్రాణం కంటే ప్రయాణికుల భద్రత కోసం పోరాడిన మీరు ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. మీరు కోలుకోవాలని యావత్ భారతావని ప్రార్థిస్తోంది. భారతీయులు ఇతరుల ప్రాణాలు తీసేవారు కాదు.. ఇతరులను రక్షించడం కోసం తమ సొంత ప్రాణాలను పణంగా పెట్టడానికి సిద్ధపడతారని మన దేశం గర్వంగా చెప్పగలదు" అని స్మిత్‌తో మాట్లాడుతూ మోదీ ఆయనను ప్రశంసించారు. మోదీ నుంచి ఫోన్ కాల్ రావడంతో స్మిత్ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. "మీరు నాకు అత్యంత ఆరాధ్యమైన వ్యక్తి. మీ నుంచి కాల్ రావడం చాలా ప్రత్యేకంగా, గర్వంగా ఉంది. ఇది నేను కలలో కూడా ఊహించని క్షణం. అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు నేను హనుమాన్ చాలీసాను పఠిస్తాను. కాక్‌పిట్‌లో ఘర్షణ సమయంలోనూ దాన్నే జపించా. ఆ సమయంలో నేను గాయపడినా దాని గురించి ఆలోచించలేదు. ఎవరి ప్రాణాలు పోవొద్దనే ప్రార్థించా. నేను ఎలాగైనా లేవాలి.. లేదంటే నాతో పాటు అందరూ మరణిస్తారని అర్థం చేసుకున్నా" అని ప్రధానికి తెలిపారు. అంతకుముందు స్మిత్ కుటుంబసభ్యులతో మోదీ మాట్లాడిన సంగతి తెలిసిందే. ఆయనకు అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సాయం అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. ప్రస్తుతం స్మిత్ యూఏఈలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని అక్కడి భారత దౌత్యకార్యాలయం వెల్లడించింది. దుబాయ్ నుంచి ఇజ్రాయెల్ బయల్దేరిన ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో ఈ దాడి ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. కెప్టెన్ స్మిత్‌పై కో-పైలట్ దాడి చేసి ఆయనను తీవ్రంగా గాయపర్చారు. కత్తిపోట్లతో శరీరం నుంచి రక్తం ధారగా కారుతున్నా.. విమానం కూలకుండా చూసి ఎంతోమంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడగలిగారు స్మిత్. దీంతో ఆయనపై ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన హీరో అని, 9/11 లాంటి మారణహోమాన్ని నివారించారని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కొనియాడారు.

## అతడి నిమజ్జనం ఇంకా మిగిలే ఉంది

- మొదటి పేజి తరువాయి

గాంధీ జయంతి సందర్భంగా సోషల్ మీడియాలో విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న నిరసనలకు ఆయన మద్దతు పలికారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, కాక్రోచ్ జనతా పార్టీ వంటివి ఢిల్లీ, ముంబైలలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాయని.. ఈ శాంతియుత నిరసనల్లో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, సీఈసీ వైదొలిగే వరకు పోరాడాలని ప్రకాశ్ రాజ్ పిలుపునిచ్చారు.
ఓటర్ల జాబితా నుంచి పెద్ద సంఖ్యలో పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. ఈ సవరణ ప్రక్రియ విషయంలో మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు కూడా పలుమార్లు అభ్యంతరాలు తెలిపినట్లు వార్తలు రావడం ఈ వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఈ ఆందోళనల నేపథ్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 700 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముంబైలోనూ భారీగా పోలీసులు మోహరించారు.

# మీరు మా ఏపీ ముద్దుబిడ్డ"..

"అనంత్ అంబానీ... మీరు ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ" అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో శుక్రవారం జరిగిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అనంత్ అంబానీ ప్రసంగం అనంతరం, ముఖ్యమంత్రి స్వయంగా ఆయన వద్దకు వెళ్లి అభినందించి, ఆప్యాయంగా హత్తుకోవడం సభలో ఉన్నవారిని ఆకట్టుకుంది.
అంతకుముందు, సభలో ప్రసంగించిన అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తనను ఆంధ్రప్రదేశ్ బిడ్డగా భావించాలని, రాష్ట్ర అభివృద్ధికి తాను ఏం చేయాలో మార్గనిర్దేశం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఆయన ప్రసంగానికి సభికుల నుంచి విశేష స్పందన లభించింది. అనంత్ ప్రసంగం ముగియగానే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆయనను అభినందించారు. అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, అనంత్ అంబానీ మాటలపై స్పందించారు. "అనంత్ అంబానీని మన రాష్ట్ర ముద్దుబిడ్డగా భావిస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధిలో రిలయన్స్ సంస్థ మరింతగా భాగస్వామి కావాలి" అని వేదికపై నుంచి ప్రకటించారు.మదనపల్లెలో ఏర్పాటు చేయనున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ (+ఎఎ), ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (×జూా)కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అనంత్ అంబానీ, మంత్రి నారా లోకేశ్ కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సుమారు రూ.లక్ష కోట్ల అంచనా వ్యయంతో ఈ హబ్‌ను అభివృద్ధి చేయనున్నారు.
ఇందులో రూ.40 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, మరో రూ.60 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడుల ద్వారా సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి, రైతుల ఆదాయం పెంపు, ఆధునిక సాగు విధానాలు, ఎగుమతుల ప్రోత్సాహానికి బాటలు పడతాయని ప్రభుత్వం వివరించింది.
కార్యక్రమం అనంతరం ముఖ్య నేతలు మొక్కలు నాటారు. ఉద్యాన రంగానికి సంబంధించి ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కరవుసీమ ఇకపై కనకసీమగా మారుతుంది

- మొదటి పేజి తరువాయి

వివరించారు.ఎన్టీ రామారావు ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళుతున్నామని, హంద్రీనీవా లేకపోతే మదనపల్లె ప్రాంతం వలసలతో ఖాళీ అయ్యేదని గుర్తుచేశారు. మూడేళ్లలో రూ.35,000 కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. హంద్రీనీవా ఫేజ్-2, వెలిగొండ ఫేజ్-2, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని 'ఆంధ్రా బిడ్డ' అని అభివర్ణించిన చంద్రబాబు, తిరుమలకు
ఉచితంగా ఎలక్ట్రిక్ బస్సులు అందించడంపై ప్రశంసించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయని, దాన్ని కూడా పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.

## గత ప్రభుత్వం 135 లక్షల టన్నుల చెత్త వదిలింది

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ భారత్ - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమానికి ప్రజలందరి సహకారం అవసరమని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈరోజు నెల్లూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రాంగణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తామని ప్రకటించి, ఆధునిక క్రికెట్ స్టేడియం పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి మంత్రి నారాయణ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాలేజీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను వెంటనే ప్రారంభించి మూడు దశల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెలా ఒక రోజు కేటాయిస్తున్నారని గుర్తుచేశారు.
ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై మంత్రి నారాయణ తీవ్ర విమర్శలు చేశారు. "గొడ్డలి పార్టీ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించింది. గత ప్రభుత్వం 135 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్తే, మేం వాటన్నింటినీ క్లియర్ చేస్తున్నాం" అని ఆరోపించారు. వైజాగ్, గుంటూరులో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయని తెలిపారు. పట్టాల పేరుతో గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, తమ ప్రభుత్వం పేదలకు శాశ్వత నివాస పత్రాలు అందిస్తోందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అపార అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఆయన అన్నారు.

## ఉచ్చు బిగిస్తున్న ఈడీ.. వివేకా హత్య కేసులో కీలక పరిణామం

- మొదటి పేజి తరువాయి

దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 14న హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసులో రూ.40 కోట్ల డీల్ జరిగిందనే ఆరోపణలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది.వివేకా హత్య కేసులో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. 2025 ఆగస్టులో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేసింది. హత్య కోసం కుట్రదారులు సమకూర్చాలనుకున్న రూ.40 కోట్లు ఎక్కడి నుంచి తీసుకురావాలనుకున్నారు? అంత పెద్ద మొత్తాన్ని వారికి ఎవరు అందించారు? అనే కోణంలో ఈడీ ఆరా తీస్తోంది. అలాగే, హత్యలో పాల్గొన్న నిందితులకు అడ్వాన్స్‌గా ఇచ్చిన రూ.4 కోట్ల నగదు మూలాలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసింది. 2019 నుంచి నిందితులు, అనుమానితుల బ్యాంకు లావాదేవీలు, నిధుల కదలికలపై నిశితంగా పరిశీలిస్తోంది.ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ ఇప్పటికే పలువురిని విచారించింది. అప్రూవర్‌గా మారిన దస్తగిరితో పాటు ఇతర నిందితులైన ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్‌రెడ్డిలను ప్రశ్నించి వారి నుంచి కీలక వివరాలు సేకరించింది. దీనికి కొనసాగింపుగా గతంలో ఆగస్టు 21న హైదరాబాద్, కడప జిల్లాల్లోని ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో భాగంగా ఎంపీ అవినాష్ రెడ్డి నివాసంలో లెక్కల్లో చూపని రూ.24 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నగదుతో పాటు రెండు లాకర్ల తాళాలు, కొన్ని కీలకమైన దస్త్రాలను కూడా అప్పట్లో సేకరించారు.గత సోదాల్లో లభించిన ఆధారాలు, ఇతర నిందితుల విచారణలో వెల్లడైన అంశాల ఆధారంగానే తాజాగా అవినాష్ రెడ్డిని ప్రశ్నించాలని ఈడీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివేకా హత్యకు ముందు, ఆ తర్వాత జరిగిన ఆర్థిక లావాదేవీలు, నిధుల మళ్లింపు మార్గాలపై అవినాష్ రెడ్డి నుంచి వివరాలు రాబట్టే అవకాశం ఉంది. ఈ పరిణామంతో వివేకా హత్య కేసులో దర్యాప్తు మరోసారి కీలక దశకు చేరుకుంది.

## ముంబైలో పోటాపోటీ నిరసనలు.. సీజేపీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్ట్స్ ' ఆందోళన

ముంబైలో శుక్రవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఓవైపు నిరసనలు చేపట్టగా, మరోవైపు ఆ పార్టీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్ట్స్ ముంబై' బృందం కౌంటర్ ప్రదర్శన నిర్వహించింది. ఈ పోటాపోటీ ఆందోళనల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.గాంధీ జయంతి సందర్భంగా సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలకు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, ముంబైలోని శివాజీ పార్క్ పరిసర ప్రాంతాల్లో ఆందోళనలు జరిగాయి. తమ నిరసనకు ప్రజలు మద్దతు ప్రకటించాలని పార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్ విజ్ఞప్తి చేశారు.వీరికి ప్రతిగా జెన్ నెక్ట్స్ ముంబై సభ్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఒక నిరసనకారుడు మాట్లాడుతూ, "అభిజీత్ దీప్కే వంటి వ్యక్తులు రాజ్యాంగాన్ని అస్థిరపరచాలని చూస్తున్నారు. కానీ రాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో, ఎలా గౌరవించాలో మాకు తెలుసు. అందుకే మేం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నాం. కాక్రోచ్ జనతా పార్టీ వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం" అని స్పష్టం చేశారు.
ఈ పోటాపోటీ ప్రదర్శనల ప్రభావంతో సోషల్ మీడియాలోనూ ఇరు వర్గాల మద్దతుదారుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కొందరు జెన్ నెక్ట్స్ మద్దతుదారులు సీజేపీ సభ్యులను 'దిమాగీ నక్సల్స్'గా అభివర్ణించగా, జెన్ నెక్ట్స్ నిరసనల వెనుక బీజేపీ హస్తం ఉందని సీజేపీ వర్గాలు ఆరోపించాయి. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు, భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా సీజేపీ చేస్తున్న ప్రచారం ఏ స్థాయిలో విభేదాలకు దారితీసిందో ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి.

## పరిశుభ్రత సామాజిక బాధ్యత.. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు.గత ప్రభుత్వ హయాంలో పరిశుభ్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని చంద్రబాబు విమర్శించారు. వారి వైఖరి కారణంగానే కృష్ణా, గోదావరి నదులతో పాటు కాలువల్లోకి మురుగునీరు చేరి తీవ్రంగా కలుషితమయ్యాయని ఆరోపించారు. పర్యావరణంపై పడిన ఈ ప్రభావం వాతావరణ మార్పులకు కూడా దోహదపడిందని, ప్రస్తుతం రాష్ట్రం 53 శాతం వర్షపాత లోటును ఎదుర్కోవడానికి పారిశుద్ధ్య లోపాలు కూడా ఒక కారణమని ఆయన పేర్కొన్నారు.ప్రతి పౌరుడు స్వచ్ఛాంధ్రలో భాగస్వామి అయినప్పుడే స్వర్ణాంధ్ర లక్ష్యాలు నెరవేరతాయని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత పాటించిన గ్రామాలు, పట్టణాలు, వివిధ సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరాం తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు చంద్రబాబు మరోసారి వెన్నుపోటు పొడిచారు

- మొదటి పేజి తరువాయి

కేవలం రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు."రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని సుప్రీంకోర్టు గతంలోనే స్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఈ విషయం తెలిసి కూడా చంద్రబాబు బీసీలను మోసం చేసేందుకు ఈ జీవో ఇచ్చారు. ఇప్పుడు హైకోర్టు కొట్టేయడంతో సుప్రీంకోర్టుకు వెళతానని చెప్పడం బీసీలను మరోసారి మభ్యపెట్టడమే" అని బొత్స అన్నారు. ప్రభుత్వానికి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్లను వైసీపీ అడ్డుకుంటోందని టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని బొత్స మండిపడ్డారు. వెన్నుపోటు పార్టీలో ఉన్న బీసీ నాయకులు ఇప్పటికైనా చంద్రబాబు మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సాకుగా చూపవద్దని హితవు పలికారు. బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు దక్కేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.

## రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి

- మొదటి పేజి తరువాయి

ఈ ప్రాజెక్టుతో రాయలసీమ రైతుల తలరాతలు మారబోతున్నాయని, ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని అన్నారు. కష్టపడి పనిచేసే సీమ రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి, సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని కొనియాడారు. హార్టికల్చర్ హబ్‌తో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కూడా పునాదిరాయి వేశామన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా సీమలోని కరవు పీడిత ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును గణనీయంగా పెంచుతామని, సూక్ష్మ సేద్యం ద్వారా నీటి సంరక్షణకు పెద్దపీట వేస్తామని పవన్ తెలిపారు. రైతులు పండించే నాణ్యమైన పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ మెగా ప్రాజెక్టులతో రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది మంది రైతులకు స్థిరమైన ఆర్థిక భద్రత లభిస్తుందని... ఈ ప్రాజెక్టు దేశ వ్యవసాయ రంగంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పంజాబ్ సరిహద్దులో ఇద్దరు చొరబాటుదారులు హతం

పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఇద్దరు పాకిస్థానీ చొరబాటుదారుల ను సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఈరోజు కాల్చి చంపింది. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు వారు చేసిన ప్రయత్నాన్ని బీఎస్ఎఫ్ దళాలు సమర్థవంతంగా భగ్నం చేశాయి. ఈ ఘటనలో మరో చొరబాటుదారుడు పాకిస్థాన్ వైపు తిరిగి పారిపోయినట్లు అధికారులు తెలిపారు.వివరాల్లోకి వెళితే, టార్న్ టారన్ జిల్లాలోని ఖల్రా సెక్టార్ పరిధిలో ఉన్న రాజోకే బోర్డర్ అవుట్‌పోస్ట్ (బీఓపీ) సమీపంలో ఈ ఘటన జరిగింది. పాకిస్థాన్ వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా భారత భూభాగం వైపు వస్తుండటాన్ని బీఎస్ఎఫ్ సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన దళాలు, ముందుకు రావొద్దని వారిని హెచ్చరించాయి.అయితే, పలుమార్లు హెచ్చరించినా వారు పట్టించుకోకుండా ముందుకు సాగడంతో బీఎస్ఎఫ్ కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరణించిన వారిని ఇంకా అధికారికంగా గుర్తించలేదు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పంజాబ్ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులతో కలిసి బీఎస్ఎఫ్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో సోదాలు కొనసాగుతున్నాయి.

## కండక్టర్‌గా సీఎం విజయ్..

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని మరింత విస్తరించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని నేడు 'వెట్రి పయనం' పేరుతో ఈ విస్తృత పథకాన్ని ఆయన ప్రారంభించారు. చెన్నైలోని కోయంబేడు బస్ టెర్మినస్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం స్వయంగా మహిళా ప్రయాణికులకు ఉచిత టికెట్లు అందజేసి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఇప్పటివరకు సాధారణ సిటీ, టౌన్ బస్సులకే పరిమితమైన ఈ పథకాన్ని ఇప్పుడు మరిన్ని సర్వీసులకు వర్తింపజేశారు. దీని ప్రకారం, ఇకపై మెట్రోపాలిటన్, పట్టణ ప్రాంతాల్లో నడిచే ఎక్స్‌ప్రెస్, లిమిటెడ్ స్టాప్ సర్వీస్ (ఎల్ఎస్ఎస్), డీలక్స్ బస్సుల్లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. అలాగే 40 కిలోమీటర్లు దాటిన మొఫుసిల్ ఆర్డినరీ, కొండ ప్రాంతాల్లోని ఆర్డినరీ బస్సులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది.
ఈ విస్తరణతో రాష్ట్రంలోని ఏడు ప్రభుత్వ రవాణా సంస్థలకు చెందిన మొత్తం 12,692 బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఇది మొత్తం బస్సుల్లో సుమారు 69 శాతం. ఈ పథకం ద్వారా ప్రతిరోజూ సుమారు 84.32 లక్షల మంది మహిళలు లబ్ధి పొందుతారని అంచనా వేస్తున్నారు.ఉద్యోగాలు, కళాశాలలు, ఇతర పనుల కోసం ప్రయాణించే మహిళల ఖర్చులను తగ్గించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. దీనికి ఎలాంటి ఆదాయ పరిమితి గానీ, ప్రయాణాలపై పరిమితి గానీ లేదు. మహిళలతో పాటు ట్రాన్స్‌జెండర్లకు కూడా ఈ సౌకర్యం వర్తిస్తుంది. అయితే, 'స్టేట్ ఎక్స్‌ప్రెస్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్' (ఎస్ఈటీసీ) బస్సులకు ఈ పథకం నుంచి మినహాయింపు ఇచ్చారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 02:**
పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహళ్లి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు,సిబ్బంది గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సత్యం, అహింస, శాంతి, క్రమశిక్షణ, సేవా స్ఫూర్తి వంటి మహాత్మా గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విధుల్లో నిజాయితీ, అంకితభావంతో ముందుకు సాగాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, ఏఆర్ డీఎస్పీ మహాత్మా గాంధీ, ఆర్ఐ గోపీనాథ్, నరసరావుపేట రూరల్ ఎస్సై కిశోర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
ఎన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

# ఏడేళ్ళు పూర్తయినా.. ఏదారీ లేకుండా ఉన్నాం
# మహాత్మునికి నియోజకవర్గ సచివాలయ ఉద్యోగుల మొర

**చల్లపల్లిలో గాంధీ మహాత్మునికి వినతి పత్రం సమర్పించిన ఉద్యోగులు**



**చల్లపల్లి పెన్ పవర్ అక్టోబర్ 2.**
ఉద్యోగంలో చేరి ఏడేళ్ళు పూర్తయినా... ఏదారీ లేకుండా ఆనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ జాతిపిత మహాత్మాగాంధీజికి స్వర్ణగ్రామ సచివాలయ ఉద్యోగులు మొరపెట్టుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని పలు సచివాలయాలకు చెందిన ఉద్యోగులు శుక్రవారం చల్లపల్లిలోని మహాత్ముని విగ్రహం వద్దకు చేరుకుని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పడి నేటికి ఏడేళ్ళు పూర్తయినా ఇప్పటి వరకూ ఎటువంటి ఎదుగూబొదుగూ లేకుండా ఎక్కడి గొంగలి ఆక్కడే అన్నట్లుగా కొట్టుమిట్టాడుతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ సెప్టెంబర్ 27వ తేదీన చలో విజయవాడకు వెళ్లిన 46 మందిపై అక్రమ కేసులు పెట్టడం ఆన్యాయమన్నారు. వెంటనే ఆక్రమ కేసులు ఎత్తివేసి, సస్పెండ్ చేసిన సచివాలయ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. తమకు న్యాయంగా రావాల్సిన రెండు నోషనల్ ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలని, కనీసం మూలవేతనం రూ.30000లకు తగ్గకుండా స్పష్టమైన ప్రమోషన్ చానల్ కల్పించాలని కోరారు. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఇవ్వాల్సిన అన్ని ప్రయోజనాలను మూడు నెలల్లోపు ఇచ్చి అర్హత మేరకు కారుణ్య నియామక ప్రక్రియను కూడా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బిఎల్వో విధులను సచివాలయ ఉద్యోగులకు మాత్రమే కాకుండా అర్హత ఉన్న ఇతర శాలకు కూడా సమానంగా కేటాయించాలని, స్వర్ణగ్రామ ఉద్యోగులపై ఆధనపు పని భారం పెంచుతున్న డిప్యుటేషన్లను వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రొబేషన్ ఆలస్యమైన తొమ్మిది నెలల కాలానికి బకాయిలు మంజూరు చేయాలని. జి.ఎం.ఎస్ నెం.11ను వెంటనే రద్దు చేయాలని, సర్వీసు, ఉద్యోగ ఆర్థిక సంబంధిత సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్చలు నిర్వహించి పరిష్కరించాలని కోరుతూ తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మహాత్మునికి సమర్పించి తమ మొర విన్నవించుకున్నారు.

# గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ: అక్టోబర్ 2, 2026.**
జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సమానత్వం, స్వచ్ఛత వంటి ఉన్నతమైన ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పేర్కొన్నారు.గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం మరింత బలోపేతం అవుతాయని అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన అపూర్వ సేవలను, స్వాతంత్ర్యోద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీ అనుసరించిన సత్యాగ్రహం, అహింసా మార్గాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో చైతన్యం నింపడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని అన్నారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, స్వచ్ఛత, సామాజిక సమానత్వం, మానవతా విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ విలువలను చిన్ననాటి నుంచే పిల్లలకు, యువతకు పరిచయం చేసి, వాటిని ఆచరణలో పెట్టేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా జీవనంలో నిజాయితీ, బాధ్యత, క్రమశిక్షణ, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల గౌరవం, సహనం, మానవతా దృక్పథంతో వ్యవహరించడం ద్వారా గాంధీజీ కలలుగన్న సమాజ నిర్మాణానికి దోహదపడగలరని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత, ప్రజా ప్రదేశాల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. గాంధీజీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని అధికారులు, సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను సానుభూతితో, బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# కొరిటెపాడు వాకింగ్ ట్రాక్‌లో 60 మొక్కలు నాటిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 02,**
ప్రతిఒక్కరుఒక్కమొక్కను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఌ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి శుక్రవారం కొరిటెపాడు వాకింగ్ ట్రాక్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 60 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాలకుస్వచ్ఛమైనగాలి,ఆహ్లాదకరమైనవాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.కొరిటెపాడు వాకింగ్ ట్రాక్‌లో కొత్తగా ఏర్పాటైన కమిటీ అధ్యక్షులు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ మొక్కలు నాటడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చైతన్య గ్రామీణ బ్యాంకు సౌజన్యంతో మొక్కలు అందించడం పట్ల బ్యాంకు ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నాటిన 60 మొక్కలను పూర్తిస్థాయిలో సంరక్షించి, అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు బాధ్యతగా చూసుకుంటామని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. వాకింగ్ ట్రాక్‌ను వినియోగించే ప్రజలకు భవిష్యత్తులో ఈ మొక్కలు స్వచ్ఛమైన గాలిని, చల్లని నీడను అందిస్తాయని తెలిపారు.మొక్కలు నాటడం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. పుట్టినరోజులు,శుభకార్యాలు,ఇతర ప్రత్యేక సందర్భాల్లో కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పర్యావరణపరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛఆంధ్ర--స్వర్ణాంధ్రకార్యక్రమాన్నివిజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి కృతజ్ఞతలు తెలిపారు.

# తిమ్మాపురంలో దాడి ఘటనపై కేసు నమోదు.



**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, అక్టోబర్ 02 :**
లఎడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో సెప్టెంబర్ 29న పేరెంట్ కమిటీ చైర్మన్ పదవికి సంబంధించిన ఎన్నికల సందర్భంగా ఓటింగ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా తిమ్మాపురం గ్రామానికి చెందిన పావులూరి పిచ్చయ్య తన బంధువు పావులూరి సుధీర్‌తో కలిసి పాఠశాలకు వెళ్లినట్లు తెలిపారు. సుధీర్ ఓటు వేసేందుకు పాఠశాల లోపలికి వెళ్లిన సమయంలో పిచ్చయ్య బయట ఉన్నట్లు పేర్కొన్నారు.
లఆ సమయంలో కొంతమంది వ్యక్తులు తనపై దాడి చేసినట్లు పిచ్చయ్య ఫిర్యాదులో ఆరోపించారు.ఈ ఘటనలో తనకు గాయాలైనట్లు తెలిపారు. అలాగే ఈ ఘటనలో మరికొందరు వ్యక్తులకు కూడా గాయాలైనట్లు తెలియజేశారు.అనంతరం పిచ్చయ్యతో పాటు గాయాలైన వారు చికిత్స నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతున్న సమయంలో ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఎడ్లపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. ఘటనకు సంబంధించిన వాస్తవ పరిస్థితులు, గాయాల వివరాలు మరియు సంబంధిత వ్యక్తుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. దర్యాప్తులో లభించే ఆధారాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ శివరామకృష్ణ తెలిపారు.

# 500 మందికి పైగా సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు కమిషనర్ మయూర్ అశోక్





**గుంటూరు, పెన్ పవర్,అక్టోబర్ 2,**
స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యుల కోసం శుక్రవారం లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ కె. మయూర్ అశోక్ మాట్లాడుతూ, నగర పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ శిబిరంలో 3,500 మందికి పైగా పారిశుధ్య, ఇంజినీరింగ్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 15 వైద్య విభాగాలకు చెందిన సుమారు 40 మంది నిపుణులు వైద్య సేవలు అందించారు. రక్త పరీక్షలు, ఈసీజీ, కంటి పరీక్షలతో పాటు అవసరమైన వైద్య సలహాలు అందించారు. కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించిన వారికి ఈఎస్ఐ ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో గుంటూరు నగరం రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించడంలో పారిశుధ్య కార్మికుల కృషి ఎంతో ఉందని, రానున్న రోజుల్లో ప్రథమ ర్యాంకు సాధించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి. శ్రీనివాసరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, ఎస్ఈ జి. వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, వైద్యులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు





**వేటపాలెం, అక్టోబర్ 2, (పెన్ పవర్) :**
వేటపాలెం మండలంలోని పందిళ్లపల్లికి చెందిన శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి సుశీల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెంలోని చారిత్రక సారస్వత నికేతనం గ్రంథాలయంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరందేశాయిపేటపంచాయతీపరిధిలోనినీలకంఠపురంలోని అనాథ వృద్ధుల శరణాలయానికి వెళ్లి మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి వృద్ధులకు బన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీజీ చేసిన విశేష కృషిని కొనియాడారు.
కార్యక్రమంలో వేటపాలెం మండల జడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి, గుమ్మడి సుశీల, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, నున్నా శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ పేరిశెట్ల పద్మజ, బులసల రామలక్ష్మి, వంకా శ్రీనివాసరావు, కరణం మురళీకృష్ణ, లైబ్రేరియన్ శ్రీవల్లి, ఆశ్రమ కన్వీనర్ డా. సత్రం మల్లేశ్వరరావు, అధ్యక్షులు గుత్తి విశ్వేశ్వరరావు, కార్యదర్శి సజ్జా జోగేశ్వరరావుతో పాటు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ, శాస్త్రిజీ జీవితాలు స్ఫూర్తిదాయకం జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ



**గుంటూరు, పెన్ పవర్,అక్టోబర్ 2 :**
మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జీవితాలు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అన్నారు. మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా తెనాలి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో శుక్రవారం జరిగిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలు మహనీయులన్నారు.మహానాయకుల జీవితాల నుంచి అనేక విషయాలు నేర్చుకొని, వారు చూపిన బాటలో పయనించాలనిపిలుపునిచ్చారు.గాంధీజీ జీవితం నుంచి ఓర్పు, సహనం అనేవి ప్రధానంగా నేర్చుకోవలసిన అంశాలని తెలిపారు. గాంధీజీ ఎంతో ఓర్పుతో, పట్టుదలతో లక్ష్యాన్ని వీడకుండా అనేక సంవత్సరాల పాటు స్వాతంత్ర్య పోరాటం సాగించారని గుర్తుచేశారు. ఎన్ని ఇబ్బందులు, జైలు శిక్షలు ఎదురైనా దేశ స్వాతంత్ర్యంకోసంనిలబడటంఎంతోఆదర్శనీయమన్నారు. ఈ తరం ప్రజలు, యువత వారిని ఆదర్శంగా తీసుకొని సరైన మార్గంలో నిలకడగా, ఓర్పుగా ముందుకు సాగాలని సూచించారు. అహింస, సత్యం అనే మార్గాలను ఆచరించారని చెప్పారు. అన్యాయానికి ఎదురు నిలబడటానికి హింస మాత్రమే మార్గం కాదని నమ్మిన వ్యక్తి అన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి అనేక ఉద్యమాల్లో ప్రజలను భాగస్వాములను చేశారని తెలిపారు. గాంధీజీ అంటరానితనాన్ని వ్యతిరేకించారన్నారు. ప్రతి మనిషికి సమాన గౌరవం ఉండాలని చెప్పారని పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి జీవితం నుంచి నిరాడంబరత, నిజాయితీ వంటి గుణాలను అలవర్చుకోవాలని చెప్పారు. ఉన్నతమైన ప్రధానమంత్రి పదవిలో ఉన్నప్పటికీ ఆయన సాధారణ జీవితాన్ని గడిపారని, నమ్మిన సిద్ధాంతాల కోసం గట్టిగా నిలబడ్డారని ప్రశంసించారు. వారి గొప్పతనాన్ని, భావాలను తర్వాతి తరాలకు అందించడమే కాకుండా, వారు చూపిన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, తదితరులు పాల్గొన్నారు.

# టైక్వాండో పోటీలను ప్రారంభించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్





**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 02,**
తైక్వాండోక్రీడలద్వారాశారీరికదృఢత్వం,మానసికఉల్లాసంతోపాటు కెరీర్ ను మలుచుకునే అవకాశం ఉంటుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక బిఆర్ స్టేడియంలో రషీద్ టెక్వండో అకాడమీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛాంపియన్షిప్ పోటీలకు ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోటీలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టైక్వాండో క్రీడ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏకాగ్రతకు దోహదపడే ఇలాంటి క్రీడల వైపు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని చెప్పారు. గత డీఎస్సీలోనూ స్పోర్ట్స్ కోటాలో మూడు శాతం ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగులకు మంచి భవిష్యత్తు అందించినట్లు తెలిపారు. గుంటూరులోని బీఆర్ స్టేడియం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో క్రీడా మైదానం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు తాము ఎంచుకున్న క్రీడా విభాగంలో అంకురిత దీక్షతో కృషి చేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

# గాంధీజీ ఆశయాలతో ఖైదీల్లో పరివర్తన రావాలి

**విజయవాడ:పెన్ పవర్, అక్టోబర్, 02,**

మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా విజయవాడ జిల్లా కారాగారంలో ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం. సునీల్ కుమార్ హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు గాంధీజీ బోధించిన సత్యం, అహింస మార్గాలను ఆచరించాలని సూచించారు. ఆర్థిక ప్రయోజనాల కోసం ఇతరులు చేసిన నేరాలను తమపై వేసుకోవద్దని హితవు పలికారు. జైలు జీవితాన్ని సత్ప్రవర్తన అలవర్చుకునే అవకాశంగా మార్చుకుని, మంచి పౌరులుగా సమాజంలోకి తిరిగి రావాలని పిలుపునిచ్చారు.అనంతరం జైలులో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఖైదీలకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ



కార్యక్రమంలో కారాగార పర్యవేక్షణాధికారి మహమ్మద్ ఇర్ఫాన్, వైద్యాధికారి రోషన్ మియాన్, జైలర్లు ఎన్. గణేష్, సీహెచ్. వేణు, డిప్యూటీ జైలర్ బి. గోపయ్య నాయక్, న్యాయవాదులు, సోషల్ వర్కర్లు, కారాగార సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లాకు స్వచ్ఛతలో రాష్ట్ర, జాతీయ స్థాయి గుర్తింపు

## కలెక్టర్ సాయికాంత్ వర్మ





**గుంటూరు, పెన్ పవర్,అక్టోబర్ 2:**

స్వచ్ఛత అనేది కేవలం పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి స్వచ్ఛత అవార్డుల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గుంటూరు జిల్లాకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో స్వచ్ఛత అవార్డులు రావడం గర్వకారణమన్నారు. స్వచ్ఛ వాయు కార్యక్రమంలో గుంటూరు నగరానికి దేశవ్యాప్తంగా రెండో స్థానం లభించిందని తెలిపారు. నంబూరు గ్రామ పంచాయతీ, నిడమర్రు పాఠశాల, ఇందిరానగర్ యూపీహెచ్‌సీ, దుగ్గిరాల కాంటినెంటల్ కాఫీ సంస్థ రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికయ్యాయని వెల్లడించారు. జిల్లా స్థాయిలో మొత్తం 62 మందికి అవార్డులు అందజేశారు.స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాలు, కార్యాలయాల నుంచే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ మాట్లాడుతూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి, పొడి చెత్తను వేరు చేయాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని సూచించారు.తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారి కృషిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. పరిశుభ్రతను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎన్.ఎస్.కె. ఖాజావలి, మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ కిషోర్, జడ్పీ సీఈవో జ్యోతిబసు, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ లో రజకులకు ప్రాధాన్యత కల్పించాలి తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య

**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 02,**

గుంటూరు కార్పొరేషన్ ఎన్నికలలో రజకులకు ప్రాధాన్య కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గళ్ళ మాధవి ని గుంటూరు పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రి పేమ్మసాని చంద్రశేఖర్ ని పత్రికాపూర్వకంగా కోరుతున్నాను గత 30 సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీ జండా మోస్తున్నాము పార్టీలో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ మీడియాలో మాట్లాడుతూ పేపర్ స్టేట్మెంట్లు ఇస్తూ పార్టీ మారకుండా పార్టీ వదలకుండా బట్టి విక్రమార్కుడు లాగా తెలుగుదేశం పార్టీని నమ్ముకొని పనిచేస్తున్నాం, మాకు దేవుడు చంద్రబాబు నాయుడు ఆయన్ని పూజిస్తూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నాం పార్టీ కష్ట కాలంలో ప్రతి కార్యక్రమంలో పాల్గొని పార్టీ గెలుపు కోసం నా వంతుగా కృషి చేశాను, గుంటూరు కార్పొరేషన్ ఎన్నికలలో రాచకొండ లక్ష్మయ్య కు ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ పార్టీలో 1989లో అప్పటి ఎలక్షన్లో పెద్దకూరపాడు మండలానికి ఎన్నికల ప్రచారానికి ఎన్టీ రామారావు బాలకృష్ణ రావడం




జరిగింది, అప్పటినుంచి పార్టీలో పదవులు ఆశించకుండా 2014 వరకు పార్టీ కోసం పనిచేశాను కాబట్టి నన్ను గుర్తించాలని నాకు ప్రాధాన్యత ఇవ్వాలని పత్రికాపూర్వకంగా మా శాసనసభ్యులు మహమ్మద్ నశీర్ ని శాసన సభ్యురాలు గళ్ళ మాధవి ని కోరుతున్నాను

# బాపట్ల ఎంపీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

## సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలను ఆదర్శంగా తీసుకోవాలి



**బాపట్ల, అక్టోబర్ 2, (పెన్ పవర్) :**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో బాపట్ల ఎంపీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎంపీ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ పోషించిన చారిత్రాత్మక పాత్రను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు పటాన్ రాజేష్, నర్రా ఏడుకొండలు, భోగిరి రామారావు, భోగిరి పృథ్వీరాజ్, నీలాంబరం, శ్రీను, రాజా తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు.

# రక్తదానం.. ప్రాణదానంతో సమానం ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్

**విజయవాడ: పెన్ పవర్, అక్టోబర్, 02**

రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ అన్నారు.మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పేపర్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీసంయుక్తఆధ్వర్యంలోవిజయవాడగాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీవోస్ హోమ్‌లో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యాసాగర్ ప్రారంభించి,గాంధీజీ,లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమాజ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉద్యోగులు విధులకే పరిమితం కాకుండా సామాజిక సేవలో భాగస్వాములు కావాలని



పిలుపునిచ్చారు.రక్తదానంద్వారాప్రమాదాలు,శస్త్రచికిత్సలు, ప్రసవాలు, తలసేమియా బాధితులకు అండగా నిలవవచ్చన్నారు.అసోసియేషన్ అధ్యక్షుడు వై. లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా తమ సంఘం పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని, రానున్న పుష్కరాల్లోనూ భక్తులకు సేవలందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి మఫత్ లాల్ జైన్, ఉపాధ్యక్షుడు కె. నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి ఇ. చిట్టిబాబు, వైస్ చైర్మన్ డా. వెలగా జోషి, ఏపీ ఎన్జీవో సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు, రెడ్ క్రాస్ సభ్యులు, రక్తదాతలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**గుంటూరు : పెన్ పవర్, అక్టోబర్, 02,**

వర్కింగ్‌జర్నలిస్టులదీర్ఘకాలికసమస్యలనుపరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణచర్యలు తీసుకోవాలనిఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. భక్తవత్సలరావు, జిల్లా కార్యదర్శి కె.రాంబాబు డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా ఐజేయూ పిలుపు మేరకు నిర్వహించిన 'వర్కింగ్ జర్నలిస్టుల కోర్కెల దినం'లో భాగంగా శుక్రవారం గుంటూరు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుంచి హిమని సెంటర్లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టి, మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తవత్సలరావు మాట్లాడుతూ మీడియా రంగంలో చోటుచేసుకున్న సాంకేతిక, సామాజిక మార్పులను సమగ్రంగా సమీక్షించేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టులు, మీడియా సంస్థల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావడంతో పాటు, 1955, 1958 నాటి వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల ద్వారా కల్పించిన హక్కులు, రక్షణలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మీడియా ఉద్యోగుల కోసం కొత్త వేజ్‌బోర్డు ఏర్పాటు చేసి ప్రస్తుత



జీవన వ్యయాలకు అనుగుణంగా వేతనాలను సవరించాలని కోరారు. రాంబాబు మాట్లాడుతూ ఏపీలో వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, జర్నలిస్టు ప్రతినిధులతో త్రైపాక్షిక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసి డబ్ల్యూజేహెచ్ఎస్ ను సమర్థంగా అమలు చేయాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అమలైన వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ను పునఃప్రారంభించాలని, ఎన్నికల హామీ మేరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన సీనియర్ పాత్రికేయులకు పింఛను, గతంలో ఉన్న 50 శాతం రైల్వే ప్రయాణ రాయితీని పునరుద్ధరించాలని కోరారు. అనంతరం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్



నసీర్కు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నగర గౌరవాధ్యక్షుడు కె. తిరుపతిరెడ్డి, అధ్యక్షుడు కొంగర వెంకయ్య, కార్యదర్శి కార్తీక్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి. వెంకటేశ్వరరావు, ఏ. వీరభద్రరావు, సహాయ కార్యదర్శులు కె.సుజిబాబు, జి.అప్పారావు,పి.రామ్భస్కర్, కార్యవర్గ సభ్యులు లూర్థరాజు, పవన్, మొఘలయ్య, సామ్నా జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, శ్రీధర్ బాబు, పెన్ పవర్ శ్రీనివాస్ రాంబాబు, రెహ్మాన్, వి.నాగరాజు, మురళి, సాగర బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు,

## గాంధీజీ చూపిన శాంతి, సత్య మార్గాలు అనుసరణీయం: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**గాంధీజీ కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన శాసనసభ్యులు**

**నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 02:**

జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటికీ, ఏనాటికీ సమాజానికి అత్యంత ఆచరణీయమని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. మహాత్మా గాంధీ 157 వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలో పలుచోట్ల నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. అనంతరం పట్టణ నడిబొడ్డున ఉన్న కోట సెంటర్‌లోని మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి, ఆ తర్వాత స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో కొలువుదీరిన గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ అహింస, శాంతి అనే



శక్తివంతమైన ఆయుధాలతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. కేవలం రాజకీయ స్వాతంత్ర్యమే కాకుండా, గ్రామాల స్వయం సమృద్ధి, సామాజిక సమరసత, పరిసరాల పరిశుభ్రతపై గాంధీజీ కన్న కలలు నేటికీ ఎంతో ప్రాముఖ్యత కలిగినవనిఅయనపేర్కొన్నారు. పరిశుభ్రతే దైవత్వంతో సమానమని నమ్మిన బాపూజీ ఆశయాలను మన నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని, స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన



పిలుపునిచ్చారు. గాంధీజీ ఆలోచనలు, సిద్ధాంతాలను కేవలం జయంతులు, వర్ధంతులకే పరిమితం చేయకుండా, నేటి యువతరం ఆయన విలువలను ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. బాపూజీ కన్న కలలను నిజం చేయడమే మనం ఆయనకు అందించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.

# విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**రెండు నెలల్లోనే నెరవేరిన హామీ -- కోటప్పకొండ జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ**
**భారతి ట్రస్ట్ సీఎస్ఆర్ నిధుల ద్వారా నియోజకవర్గానికి 160 సైకిళ్లు మంజూరుసోమవారం 9, 10వ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం**



**నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 02:**

విద్యార్థుల సంక్షేమం, వారి విద్యాభివృద్ధే ధ్యేయంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు విద్యార్థులకు ఇచ్చిన హామీని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నెరవేర్చి తమ చిత్తశుద్ధిని చాటుకున్నారు. గత జులై 24వ తేదీన కోటప్పకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి ఎంతో దూరం నడిచి వస్తున్న పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రయాణ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లి, పాఠశాలకు చేరుకోవడానికి సైకిళ్లు సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సమస్యపై వెంటనే స్పందించిన శాసనసభ్యులు, తప్పకుండా మీ అందరికీ సైకిళ్లు అందజేస్తానని ఆ రోజే వేదికపై భరోసా ఇచ్చారు. చదువుకునే విద్యార్థులంటే ఎంతో ఆదరణ చూపే అరవింద బాబు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే భారతి ట్రస్ట్‌ను సంప్రదించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి ట్రస్ట్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించి, తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్ ) నిధుల కింద టీడీపీ కార్యాలయానికి శుక్రవారం నాడు సైకిల్ ని పంపించారు. నరసరావుపేట నియోజకవర్గానికి 160 సైకిళ్లను మంజూరు చేశారు. హామీ ఇచ్చిన రెండు నెలల స్వల్ప వ్యవధిలోనే ఈ సైకిళ్లు విద్యార్థుల చెంతకు చేరుకున్నాయి. వాస్తవానికి గాంధీ జయంతి రోజే ఈ సైకిళ్లను విద్యార్థులకు అందజేయాలని భావించినప్పటికీ, ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఈ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించాలని నిర్ణయించారు. వచ్చే సోమవారం కోటప్పకొండ జడ్పీ హైస్కూల్ ఆవరణలో 9వ, 10వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థినీ విద్యార్థులకు శాసనసభ్యుల చేతుల మీదుగా ఈ సైకిళ్లను పంపిణీ చేయనున్నారు.



విద్యార్థుల చదువు కోసం అడగ్గానే సైకిళ్లు సమకూర్చిన ఎమ్మెల్యే కి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల వద్దకే పాలన అంటే ఇదే: సరిహద్దులు దాటిన మానవత్వం!

### చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి వద్దకు వెళ్ళి పింఛన్ అందించిన సచివాలయ ఉద్యోగి

**ప్రజల వద్దకే పాలన అంటే ఇదే: సరిహద్దులు దాటిన మానవత్వం!**

**చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి వద్దకు వెళ్ళి పింఛన్ అందించిన సచివాలయ ఉద్యోగి**







**నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 02:**
ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజల ముంగిటకే చేరాలనే సంకల్పంతోనరసరావుపేటనియోజకవర్గంలోసరిహద్దులు దాటిన మానవతా దృక్పథం ఆవిష్కృతమైంది. నరసరావుపేటమండలం చిన్నతురకపాలెం గ్రామానికి చెందినసైదావలి కుమారుడు ఎస్.కె.రిజ్వాన్ తీవ్రమైన తలసేమియా వ్యాధితో బాధపడుతూ చెన్నైలోని ఎంజీఎం ఆసుపత్రిలో రెండు వారాల క్రితం బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్రచికిత్స చేయించుకుని, ప్రస్తుతంఅక్కడేచికిత్సపొందుతున్నాడు.

నరసరావుపేట శాసనసభ్యులు మొదటినుంచీ ఆ బాబు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వచ్చారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయనిధి (జవీ=ఖీ – ూూజ) ద్వారా ఇప్పటికే ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. గత రెండు నెలలుగా చెన్నైలోనే చికిత్సలో ఉండటం వల్ల స్వగ్రామంలో అందాల్సిన తలసేమియా పింఛన్‌ను ఆ కుటుంబం తీసుకోలేకపోయింది. ఈ సమస్యను శుక్రవారం గ్రామస్తులు, స్థానిక నాయకులు స్థానిక శాసనసభ్యుల దృష్టికి తీసుకురాగా, వారు తక్షణమే స్పందించారు. వెంటనే సచివాలయ సోషల్ వెల్ఫేర్ సిబ్బంది తోకల గోపిని ప్రత్యేకంగా చెన్నైకి పంపించి, బాబు చికిత్స పొందుతున్న గది వద్దకే వెళ్లి పింఛన్ నగదును పంపిణీ చేయించారు. గాంధీ జయంతి సాధారణ సెలవు దినమైనప్పటికీ, ఎమ్మెల్యే ఆదేశాలను బాధ్యతగా స్వీకరించి చెన్నై వరకు ప్రయాణించి పింఛన్ అందించిన ఉద్యోగి తోకల గోపిని వీడియో కాల్ లో మాట్లాడతూ శాసనసభ్యులు వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బాధితులకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన శాసనసభ్యుల చొరవను, ఉద్యోగి నిబద్ధతను స్థానిక ప్రజలు వేనోళ్ల కొనియాడుతున్నారు.

## బీసీలంటే తెలుగుదేశం.. తెలుగుదేశమంటే బీసీలు : ప్రత్తిపాటి

### టీడీపీ ఆవిర్భావంతోనే బీసీలకు నిజమైన గుర్తింపు, స్వేచ్ఛ లభించాయి.

**ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఇచ్చిన జీవోలు కొట్టేసేలా వైసీపీ హైకోర్టులో తప్పుడు పిటిషన్లు వేసింది.**



**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 02 :**
ప్రజల సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే ప్రజా ప్రతినిధులు, అధికారులు వాటి పరిష్కారంపై ప్రత్యేకశ్రద్ధ పెడుతున్నారని, ప్రజల్లో వస్తున్న స్పందనే అందుకు నిదర్శనమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని కూటమిప్రభుత్వం ప్రధాన కర్తవ్యంగా భావిస్తోందని, ముఖ్యంగా భూ సమస్యల పరిష్కారం దిశగా తీవ్రంగా శ్రమిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు.

చంద్రబాబు 34శాతం రిజర్వేషన్లు అమలుచేస్తే, తాముబీసీల దృష్టిలో ద్రోహులుగా మిగిలిపోతామన్నదే వైసీపీనేతల భయం.కూటమి ప్రభుత్వం 34 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని, తెలుగుదేశమంటే బీసీలు.. బీసీలంటే తెలుగుదేశమనే వాస్తవానికి అనుగుణంగా టీడీపీ ఆవిర్భావం నుంచే బడుగుల అభ్యున్నతికి కృషి చేసిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ మోసంతో వైసీపీ ప్రభుత్వంలో బీసీలు కోల్పోయిన 16వేలకు పైగా రాజకీయ పదవుల్ని తిరిగి వారికి అందించాలన్న చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34శాతానికి పెంచాలనే ప్రతిపాదన చేసిందన్నారు. చంద్రబాబు అనుకున్నది సాధిస్తే,బీసీల దృష్టిలో తాము ఎప్పటికీ ద్రోహులుగానే మిగిలిపోతామన్న భయంతోనే వైసీపీనేతలు బీసీ రిజర్వేషన్ల అమలుకు న్యాయస్థానాల్లో మోకాలడ్డారని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధితోఉన్నారన్నారు. బీసీరిజర్వేషన్లపై కూటమిప్రభుత్వం ఇచ్చిన జీవోలు 105, 1065లను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించడానికి సిద్ధమైందన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం బీసీలకు న్యాయం చేస్తుందనే నమ్మకం తమకుందన్నారు.జగన్.. వైసీపీనేతలు సుప్రీంకోర్టులో కూడా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్లు వేస్తున్నారని, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్పు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. వారి నైజాన్ని బట్టే.. వారు బీసీలకు ఎంత ద్రోహంచేస్తున్నారో,వారినిరాజకీయంగా, సామాజికంగాఎంతగాఅణచివేస్తున్నారోఅర్థమవుతోందన్నారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరిగితే, తనకే ప్రమాదమన్నభయంతోనే జగన్ రిజర్వేషన్ల అమలును అడ్డుకుంటున్నాడు అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.కార్యక్రమంలో టీడీపీ అబ్జర్వర్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ మస్తాన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, పిల్లి కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, సి.వి.ఏపీ. యూనిట్ యంగ్ ప్రొఫెషనల్ మహమ్మద్ అలీ, అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధిలో నూతన అధ్యాయం : ప్రత్తిపాటి

### పేదల సేవలో 2.0తో పేదల జీవితాల్లో నూతన మార్పులు

**-బాపూజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కూటమితోనే సాధ్యం**
**-పల్లె పండుగ 3.0లో శాసనసభ్యులు ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, అక్టోబర్ 02 :**
పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధిలో నూతన అధ్యాయం ప్రారంభమైందని, బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం.. పల్లె సీమల ప్రగతి దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

శుక్రవారంఆయన నాదెండ్ల మండలం అప్పాపురంలో నిర్వహించిన పల్లె పండుగ 3.0లో, పేదలసేవలో 2.0 కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన అనంతరం, గ్రామంలో మొక్కలు నాటారు. ప్రత్తిపాటి గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని కూటమి ప్రభుత్వం ఒక ఉద్యమంలా నిర్వహిస్తోందని, పేదకుటుంబాల్లో నూతన వెలుగులు నింపుతోందని, పేదల సేవలో కార్యక్రమం.. దేశానికే కొత్త స్ఫూర్తిని ఇస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

పేదల సేవలో 2.0కు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలతో మమేకం అయ్యేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ప్రత్తిపాటి చెప్పారు. పల్లె పండుగ సాధారణ కార్యక్రమం కాదని, గత ప్రభుత్వంలో అభివృద్ధికిదూరమైనగ్రామాలరూపురేఖలు మార్చాలన్న సంకల్పంతోనే కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలోనియోజకవర్గఅబ్జార్వార్ఆడకస్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, టీడీపీ నాయకులు నెల్లూరి హరిబాబు, గొట్టిపాటి రామారావు, నాయుడు జగదీష్, నాయుడు అయోధ్య, మస్తాన్ వలి, పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ, శాస్త్రి భారతావని స్వేచ్ఛా,స్వాతంత్ర్యాల కోసం జీవితాల్నే పణంగా పెట్టారు : ప్రత్తిపాటి

### మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జీవిత చరిత్ర, విజయాల్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి.

**-గాంధీ, శాస్త్రిల జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి.**






**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 02 :**
దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుల్ని నిత్యం స్మరించుకోవాలని, జాతిపిత మహాత్మాగాంధీ, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రిలు భారతావని స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం తమ జీవితాల్నే పణంగా పెట్టారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

శుక్రవారం ఆయన గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని పురస్కరించుకొని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత స్థానిక ఆర్యవైశ్య సంఘం గాంధీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి, అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో, అప్పురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. గాంధీ విగ్రహం, చిత్రపటానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి నివాళులు అర్పించిన ప్రత్తిపాటి, వారి జీవిత చరిత్ర, సాధించిన విజయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండలం నందు జరిగిన వేడుకలో మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తో కలిసి పాల్గొని వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ చూపించిన పలువురిని సత్కరించి, గాంధీ అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వర్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, ఆర్యవేశ్య ప్రముఖులు, క్లబ్ సభ్యులు బంగారు బాబు, తదితరులున్నారు.

## గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి



**చీరాల, అక్టోబరు 2, (పెన్ పవర్) :**
మహాత్మా గాంధీజీ 157వ జయంతిని పురస్కరించుకుని చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు చీరాల పట్టణ అధ్యక్షుడు యాతం మేరీ బాబు ఆధ్వర్యంలో స్థానిక తెల్ల గాంధీ, నల్ల గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీజీ అనుసరించిన అహింసా, శాంతియుత మార్గాలు దేశ ప్రజలకు ఆదర్శమని అన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, అన్ని వర్గాల హక్కులను పరిరక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చీరాల పట్టణ డీలిమిటేషన్‌లో వైశ్య వర్గానికి జరిగిన అన్యాయంపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ శాంతి, సామరస్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మాజీ కౌన్సిలర్, బాపట్ల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, మాజీ కౌన్సిలర్, బాపట్ల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు బత్తుల అనిల్, మాజీ కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకర్, కంప అరుణ్, బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్ల వాసు, చీరాల నియోజకవర్గ బూత్ లెవెల్ చైర్మన్ శిఖా సురేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు సల్లూరి అనిల్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చెల్లి బాబురావు, తొట్టెంపూడి అన్నయ్య, మద్దిరాల సురేష్, కొండ్రు రవీంద్ర, సోషల్ మీడియా చీరాల నియోజకవర్గ కార్యదర్శి సల్లూరి నవీన్, మేరీగా శ్రీకాంత్, ఇందేటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని వినతి





**చీరాల, అక్టోబరు 2 (పెన్ పవర్):**
వేటపాలెం మండలం, చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని స్వామి వివేకానంద కాలనీకి శ్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలని కోరుతూ కాలనీవాసులు శుక్రవారం టీడీపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు వినతిపత్రం అందజేశారు.

కాలనీలో సుమారు 200 కుటుంబాలు నివసిస్తున్నాయని, గత ఐదేళ్లుగా శ్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలని అధికారులను కోరుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వారు తెలిపారు. కాలనీలో ఎవరైనా మృతి చెందినప్పుడు అంత్యక్రియలు నిర్వహించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ఇటీవల సెప్టెంబరు 25న కాలనీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, శ్మశానవాటిక లేక అంత్యక్రియల నిర్వహణలో ఇబ్బందులు ఎదురైనట్లు తెలిపారు. కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే శ్మశానవాటికకు స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఈటీ శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు పార్థసారథి, కార్యదర్శి విజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి ఖాజావలి, కాలనీ సభ్యులు, స్వామి వివేకానంద కాలనీవాసులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ నగరంగా విజయవాడకు గుర్తింపు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా

### అవార్డులు అందుకున్న కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ, పెన్ పవర్,అక్టోబర్ 2,**
రాష్ట్రస్థాయిలో విజయవాడ నగర పాలక సంస్థకు రెండు ప్రతిష్టాత్మక స్వచ్ఛత అవార్డులు లభించాయి. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం లబ్బీపేటలోని ఏ-కన్వెన్షన్ హాల్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు--2026 కార్యక్రమంలో విజయవాడకు ఈ గుర్తింపు దక్కింది.

రాష్ట్రస్థాయిలో 'స్వచ్ఛ నగరం' అవార్డుతో పాటు, మూడు లక్షలు అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన నగరాల విభాగంలో 'స్వచ్ఛ వాయు సర్వేక్షణ' అవార్డును కూడా విజయవాడ నగర పాలక సంస్థ సాధించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విఎంసీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. లక్ష్మీశ, నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అవార్డులు అందుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, విజయవాడ నగర పాలక సంస్థతో పాటు సిటీ టెర్రస్ గార్డెన్ ఎన్జీవో విభాగంలో అవార్డులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో పాఠశాలలు, గ్రామాలు, ఇతర విభాగాల్లోనూ అవార్డులు సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, విజయవాడ నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, స్వచ్ఛమైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు నిరంతరం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం నగర పాలక సంస్థ ఒక్కదాని బాధ్యత కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు.పారిశుధ్య కార్మికులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు, మీడియా సహకారంతోనే ఈ అవార్డులు సాధ్యమయ్యాయని పేర్కొంటూ అందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి పొంగూరు నారాయణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో ఘనంగా 2026 స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్

### స్వచ్ఛత, పారిశుద్ధ్యం, ప్రజాసేవలో విశిష్ట సేవలకు అవార్డులు






**నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 02:**
పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లో ఉన్న భువనచంద్ర టౌన్‌హాల్‌లో 2026 స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.స్వచ్ఛత, పారిశుద్ధ్యం, ప్రజాసేవ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి, ముఖ్య అతిథుల చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అందజేసి ఘనంగా సత్కరించారు. సమాజంలో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, స్వచ్ఛత కోసం కృషి చేస్తున్న వారిని ప్రోత్సహించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం.

ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ.. పరిశుభ్రమైన సమాజ నిర్మాణం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సాకారం అవుతుందని పేర్కొన్నారు. స్వచ్ఛత, పారిశుద్ధ్యం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వారి సేవలను సమాజం ముందుకు తీసుకురావడం ద్వారా మరింత మందికి స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. తదుపరి ముఖ్య అతిథుల చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అందజేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అవార్డు గ్రహీతలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేటకు అరుదైన గౌరవం

### సీఎం చంద్రబాబు చేతుల మీదుగా 'స్వచ్ఛ మున్సిపాలిటీ' అవార్డు అందుకున్న కమిషనర్ శ్రీహరి బాబు




**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 02 :**
విజయవాడ వేదికగా జరిగిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో చిలకలూరిపేట మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కింది. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, పర్యావరణ హితమైన విధానాలను అమలు చేయడంలో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గాను రాష్ట్ర ప్రభుత్వం చిలకలూరిపేటను 'స్వచ్ఛ మున్సిపాలిటీ' అవార్డుకు ఎంపిక చేసింది.ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు సగర్వంగా అందుకున్నారు. విజయవాడలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో, సీఎం చంద్రబాబు నాయుడు కమిషనర్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ ఈ జ్ఞాపికను మరియు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటింటికీ చెత్త సేకరణ, పచ్చదనం పెంపొందించడం వంటి విభాగాల్లో పేట మున్సిపాలిటీ అద్భుతమైన ప్రగతిని సాధించింది. మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు సమర్థవంతమైన నాయకత్వంలో అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, మరియు పట్టణ పౌరుల సమష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైంది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం పట్ల పట్టణ పరిధిలో వాసులు, మున్సిపల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పురస్కారం తమ బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో చిలకలూరిపేటను రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ఈ అవార్డు ఎంతో స్ఫూర్తినిస్తుందని మున్సిపల్ వర్గాలు ఆనందం వ్యక్తం చేశాయి

## మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు జర్నలిస్టుల వినతిపత్రం

## పేటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 02 :**
ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఐ.వి. సుబ్బారావు ఆదేశాలు, పల్నాడు జిల్లా కమిటీ సూచనల మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకుని పాత్రికేయులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముందుగా నరసరావుపేట సెంటర్‌లోని పాత్రికేయుల కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

**10 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేత**
అనంతరం మాజీ మంత్రి,స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ 10 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పుల్లారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో



కొప్పుల కళ్యాణ్, కొచ్చర్ల చందు,సిద్దిక్, ఫణి,మనోహర్, సాంబశివరావు, శ్రీకాంత్,రావిపాటి రాజా, సుధ పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ హింసకు పాల్పడకుండా, శాంతి మార్గంలో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని మన దేశం నుండి తరిమికొట్టారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.





**హైద్రాబాద్ , పెన్ పవర్, అక్టోబర్ 02 :**
జాతిపిత మహాత్మాగాంధీ హింసకు పాల్పడకుండా, శాంతి మార్గంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని మన దేశం నుండి తరిమికొట్టారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 157 వ జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ లోని ఎమ్ జి రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ జీవితం మనందరికీ ఎంతో ఆదర్శప్రాయమైనదన్నారు.
గాంధీజీ మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి 'సత్యం', 'అహింస' అనే రెండు బలమైన ఆయుధాలను ఎంచుకున్నారని చెప్పారు. మహాత్మా గాంధీ ఆశయాలైన సత్యం, అహింస, శాంతి మార్గాలను మన జీవితంలో పాటించడమే మనం ఆయనకు అందించే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో కవాడిగూడా సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ పుష్పలత, హార్టికల్చర్ అధికారి రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, టి.మహేశ్వరి, కిరణ్మయి, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, తలసాని ధర్మేందర్ యాదవ్, కిషోర్, ఆంజనేయులు, నార్ల దీపక్ గుప్త, గణేష్, సతీష్, శేఖర్, ఆరీఫ్, ప్రేమ్, చంద్రప్రకాష్, జయరాజ్, అబ్బాస్, రాజు, విఠల్, అద్దు



తదితరులు ఉన్నారు.

**గాంధీ హాస్పిటల్ వద్ద**
జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతిని గాంధీ హాస్పిటల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై గాంధీ విగ్రహం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి, అంబులెన్స్ సురేష్, కొత్తూరు వెంకట్, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, అంబికా, కౌసల్య, దుర్గ తదితరులు ఉన్నారు.

# జాతిపితకు ఘననివాళి











**హైదరాబాద్, పెన్ పవర్, అక్టోబర్ 02 :**
: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లంగర్ హౌస్ బాపూ ఘాట్ లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు నివాళులు అర్పించారు. ఈ
సందర్భంగా బాపూ ఘాట్ లో డిజిటల్ మ్యూజియాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అజరుద్దీన్ , ఎంపీ వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు వి హనుమంత రావు, ప్రభుత్వ విప్ లు అద్దంకి దయాకర్, రామచంద్ర నాయక్ , ఎంఎల్ఏలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జనాభాలో సగభాగమున్న బీసీలకు సముచిత స్థానం కల్పించాలన్నదే టీడీపీ ధ్యేయం : కొనకళ్ల, జానీ సైదా

## 34 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవాలన్నదే జగన్..వైసీపీ ధ్యేయం

**స్థానిక సమరాన్ని సార్వత్రిక ఎన్నికల కంటే ప్రతిష్టాత్మకంగా భావించాలి**

**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 02 :**
స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయకూడదన్న దురాలోచనతోనే జగన్.. వైసీపీనేతలు హైకోర్టును ఆశ్రయించారని, వారే మరలా సుప్రీంకోర్టుకు వెళ్తున్నారని, గొడ్డలిపార్టీ ఎన్ని కుట్రలు చేసినా, బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం వెనకడుగు వేయదని మాజీఎంపీ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, పల్నాడు టీడీపీ అధ్యక్షులు షేక్ జానీ సైదా స్పష్టం చేశారు.
శుక్రవారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి టీడీపీ విస్తృత సమావేశంలో వారు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా ఎన్నికల పరిశీలకులుగా నియమింపడిన మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు అబ్జర్వర్ హోదాలో నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానంతరం కొనకళ్ల, జానీ సైదాలు విలేకరులతో మాట్లాడారు.

**బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న వైసీపీ దురాలోచనను ప్రజలు గమనించాలి : కొనకళ్ల**
బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన రెండు జీవోలు హైకోర్టు



కొట్టివేయడంపై వైసీపీ సంబరాలు చేసుకుంటోందని, ఆ పార్టీ దురాలోచనను ప్రజలు గమనించాలని కొనకళ్ల సూచించారు. వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా, చంద్రబాబు సంకల్పం ముందు అవి నిలవవనిఆయన చెప్పారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు సముచిత రాజకీయ ప్రాధాన్యం కల్పించడం కోసం తీవ్రంగా శ్రమిస్తుంటే, జగన్ కుట్రలు, కుయుక్తులతో అడ్డుకుంటున్నాడని కొనకళ్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా తీర్పువస్తుందనే నమ్మకం తమకుందని,బీసీలకున్యాయంచేయడంలో
చంద్రబాబు ఎప్పుడూ ముందే ఉంటారని నారాయణ రావు పేర్కొన్నారు. 34 శాతం రిజర్వేషన్లు అమలవుతాయన్న ఆందోళనతో జగన్ నిద్రలేని రాత్రుళ్లు గడుపుతున్నాడు : షేక్ జానీ సైదా
34శాతం రిజర్వేషన్లు అమలైతే, బీసీలు టీడీపీకి అండగా నిలిచి, స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల్ని ఏకపక్షంగా గెలిపిస్తారన్న ఆందోళనతో జగన్ నిద్రలేని రాత్రుళ్లు గడుపుతున్నాడని పల్నాడు టీడీపీ అధ్యక్షులు షేక్ జానీ సైదా తెలిపారు. స్థానిక సమరంలో టీడీపీ శ్రేణులు కూటమి పార్టీలను సమన్వయం చేసుకుంటూ, గెలుపు దిశగా వేగంగా అడుగులు వేయాలని, అప్పుడే గొడ్డలిపార్టీ అభ్యర్థుల ఆశలు క్షీణిస్తాయని జానీ సైదా స్పష్టంచేశారు. స్థానిక సమరాన్ని కూడా టీడీపీ సైన్యం.. సార్వత్రిక ఎన్నికల్లానే ప్రతిష్టాత్మకంగా భావించాలని, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు, కే.ఎస్.ఎస్ లు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని ఆయన సూచించారు. స్థానిక సమరంలో టీడీపీ సాధించే తిరుగులేని విజయంతో జగన్.. వైసీపీనేతల ఆశలు అవిరైపోతాయన్నారు.

## ఐఐఏసీలో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

## మనసు పరిశుభ్రంగా ఉన్నప్పుడే నిజమైన స్వచ్ఛత

**న్యూఢిల్లీ, పెన్ పవర్, అక్టోబర్ 02 :**
ప్రత్యేక ప్రచారం--6, 'స్వచ్ఛతా హీ సేవ--2026'లో భాగంగా కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని వసంత్‌కుంజ్ ఇండియా ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ (ఐఐఏసీ) ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని 'ఏక్ పేడ్ మా కే నామ్' నినాదంతో అక్టోబర్ 1న చేపట్టిన ఈ కార్యక్రమానికి కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) అర్జున్ రామ్ మేఘ్వాల్ నాయకత్వం వహించారు.
శాసన విభాగం, న్యాయ వ్యవహారాల శాఖ కార్యదర్శి, ఐఐఏసీ చైర్‌పర్సన్ డాక్టర్ రాజీవ్ మణి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.
ఈ సందర్భంగా అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ.. వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచడంతోనే పరిశుభ్రత పూర్తికాదని, స్వచ్ఛమైన మనసు, మంచి ఆలోచనలు, సమాజం పట్ల బాధ్యతతోనే నిజమైన పరిశుభ్రత ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 'స్వచ్ఛతా హీ సేవ' ప్రజా ఉద్యమమని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
మహాత్మా గాంధీ 1917లో చంపారన్‌లో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి గుర్తుచేశారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, సేవాభావం స్వతంత్ర,



స్వావలంబనభారతదేశంపైగాంధీజీ దార్శనికతలో అంతర్భాగమని తెలిపారు. చంపారన్ ఉద్యమం మనకు నేర్పిన పాఠం నేటికీ ప్రాసంగికమని, స్వచ్ఛత అనేది కేవలం ప్రచారం మాత్రమే కాకుండా పరస్పర సహకారం, సమష్టి బాధ్యతతో కూడిన మహోన్నత లక్ష్యమని వివరించారు.
అందరి సమష్టి కృషితో ఐఐఏసీ ప్రపంచస్థాయి సమర్థవంతమైన, విశ్వసనీయ మధ్యవర్తిత్వ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి విశ్వాసంవ్యక్తం చేశారు పారదర్శకత, క్రమశిక్షణ, సేవాభావాన్ని ఈ సంస్థ ప్రతిబింబించాలని సూచించారు.డాక్టర్ రాజీవ్ మణి మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత, మానసిక పరిశుభ్రత ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. సంస్థలు స్థిరమైన పర్యావరణ విధానాలను అవలంబిస్తూ స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనకు తోడ్పడాలని కోరారు. అంతర్జాతీయ మధ్యవర్తిత్వానికి భారత్‌ను ప్రాధాన్య కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఐఐఏసీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఐఐఏసీ సీఈఓ నవీన్ కుమార్ సింగ్ అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధికి ఐఐఏసీ కట్టుబడి ఉందనివెల్లడించారు. పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పచ్చదనం, స్థిరమైన పర్యావరణాన్ని ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

## గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అందిస్తున్న సహకారాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన సీఎం చంద్రబాబు

**రాయలసీమ అభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను వివరించిన ముఖ్యమంత్రి**
**అనంత్ అంబానీని ఆంధ్రప్రదేశ్ ముద్దు బిడ్డగా భావిస్తున్నామని వేదిక మీద ప్రకటించిన సీఎం చంద్రబాబు**
**రాయలసీమ పండించిన పండ్ల ఉత్పత్తులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రిలయెన్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అనంత్ అంబానీకి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**అమరావతి,పెన్‌పవర్,అక్టోబర్02**
: అన్నమయ్యజిల్లాలోని మదనపల్లెలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు గ్లోబల్ హార్టికల్చర్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రిలయెన్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అనంత్ అంబానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్న గాంధీజీ మాటల్ని నిజం చేస్తూ రాయలసీమలో చారిత్రక కార్యక్రమం ప్రారంభించుంటున్నామని చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకారంతో కరవుసీమను రూ. 1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా తయారు చేస్తున్నామని సీఎం వివరించారు. రిలయన్స్ సంస్థ సహకారంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఐఐఎంలో మేనేజ్మెంట్ నిపుణులు తయారవుతారు, ఐఐటీలో సాంకేతిక నిపుణులుతయారవుతారనిసీఎం పేర్కొన్నారు.
ఐఎస్బీలోపారిశ్రామికవేత్తలోనైపుణ్యాలుపెంచుకుంటూ రుజ్ఐఎస్ఏలోవ్యవసాయంలోలీడర్లుతయారవుతార ని సీఎం చెప్పుకొచ్చారు. మదనపల్లెలో ఏర్పాటు చేస్తున్న ఐఎస్ఏలోఉద్యానరంగానికికీలకం అవుతుందన్నారు.
రైతులఆదాయంపెరిగిరాయలసీమరైతులకుప్రయోజ నంకలుగుతుందని సీఎం అన్నారు. సీమ దశాదిశా మార్చే గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ ప్రపంచానికే ఫ్రూట్ బౌల్ గా మారుతుందన్నారు. కేంద్ర సహకారంతో రూ.40 వేల కోట్లు, ప్రైవేటు పెట్టుబడులు రూ.60 వేల కోట్ల వ్యయం చేసేలా ప్రణాళికలను రూపొందించినట్లు సీఎం తెలిపారు. ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమలోని మొత్తం 10 జిల్లాల్లో 5,860 గ్రామాలు 201 క్లస్టర్లుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.సీమ కష్టాలు తీర్చేలా డ్రిప్ ఇరిగేషన్ లాంటి టెక్నాలజీని అందించామని తెలిపారు. జల సంరక్షణా చర్యలతో భూగర్భజలాలు పెరిగేలా కార్యాచరణ చేపట్టాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆధునిక దేవాలయాలైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతీ ఎకరాకూ సాగు, తాగునీరు అందిస్తున్నాం అని సీఎం వివరించారు. రూ.3500 కోట్లు వ్యయం చేసి హంద్రీనీవా కాలువ పూర్తి చేసి కుప్పం వరకూ నీళు తీసుకెళ్లాం అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురానికి, పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకూ నీరు ఇచ్చాం అని వివరించారు. రూ.35 వేల కోట్లతో 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులు 3 ఏళ్లలో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.
తిరుమల శ్రీవారిపై భక్తితో ఈవీ బస్సులు కూడా అనంత్ అంబానీ సమకూర్చారని చెప్పారు. సీడ్ టు షిప్మెంట్ సహా అగ్రిటెక్ లాజిస్టిక్స్, అగ్రి ఇన్ ఫ్రా లాంటి విధానాల ద్వారా రైతులకు సహకారం అందిస్తాం అని అన్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రైతులకు పూర్తి మద్దతు లభిస్తుందని ఆశాభావం చంద్రబాబు వ్యక్తం చేశారు.
నన్ను ఆంధ్ర బిడ్డగా భావించండి: అనంత్ అంబానీ
ఆంధ్ర భూమి.. సువర్ణ భూమి.. నన్ను ఆంధ్ర బిడ్డగా భావించండి. రాష్ట్రానికి నేనేం చేయగలనో గైడ్ చేయాలి' అని సీఎం చంద్రబాబును రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అనంత్ అంబానీ (Anant Ambani) కోరారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

# ఇక జన... చంద్రబాబు.. !

హైదరాబాద్ పెన్ పవర్: టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు.. ఇక నుంచి జన చంద్రబాబుగా మారనున్నారా? అంటే.. ప్రస్తుతం జరుగుతు న్న పరిస్థితులు పరిణామాలను గ్రహిస్తే..ఔననే సమాధానమే వినిపిస్తోంది. బలమైన రాజకీయ పార్టీగానే కాకుండా.. బలమైన ప్రభుత్వాన్ని కూడా నడుపుతున్న చంద్రబాబు.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పడంతోపా టు.. భావి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. దీంతో వరుస పర్యటనలు పెట్టుకుని ముందుకు సాగుతున్నారు.



**ప్రతి రోజూ..**

ప్రతి రోజూ సీఎం చంద్రబాబు జిల్లాల్లో పర్యటించేలా వచ్చే 6 మాసాల వరకు(మధ్య స్థానిక ఎన్నికల కోడ్ వచ్చినా) షెడ్యూల్‌ను ఖరారు చేసుకున్నట్టు సీఎంవో వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి 75 ఏళ్ల వయసులో చంద్రబాబు ఇలా జిల్లాల్లో పర్యటించడం, ర్యాంప్ వాక్ చేయడం వంటివి ఆశ్చర్యంగానే ఉన్నా.. ప్రజలకు ఆయనను ఇవే భారీగా కనెక్ట్ చేస్తున్నాయి. ఒకప్పుడు నెలకోసారి మాత్రమే చంద్రబాబు జిల్లాల పర్యటనలు పెట్టుకునే వారు. కానీ, ఇప్పుడు రూట్ మార్చారు. ప్రతి రోజూ.. పర్యటనలు పెట్టుకుంటున్నారు.
ప్రతి జిల్లాలోనూ ఏదో ఒక కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. రాజకీయంగానే కాకుండా.. ప్రభుత్వ పాలన విషయంలోనూ ఈ పర్యటనలు దోహదపడుతున్నాయన్నది పరిశీలకులు చెబుతున్న మాట. అంటే.. ముఖ్యం గా జన్ జీ ని తనదైన శైలిలోఆకట్టుకునేందుకు కూడా ప్రయత్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించడం ద్వారా మూడు అంశాల్లో చంద్రబాబు రాణిస్తున్నారన్నది ఒక అంచనా.

1) ప్రజల నాడిని నేరుగా తెలుసుకునే అవకాశం. తద్వారా ప్రభుత్వ పనితీరును మరింత మెరుగు పరుచుకునే దిశగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు.

2) పార్టీని స్థిరీకరించడం.. టీడీపీఅతిపెద్ద పార్టీగా ఉన్న నేపథ్యంలో నాయకుల వ్యవహారాలు. .కార్యకర్తల పనితీరు వంటివాటిని చంద్రబాబు నేరుగా సమీక్షిస్తున్నారు. ఎక్కడ పర్యటన ఉంటే అక్కడ దాదాపు ఆయన నాయకులతో విడిగా భేటీ అవుతున్నారు. స్థానిక పరిస్థితులు తెలుసుకునివారికి దిశానిర్దేశం చేస్తున్నారు.

3) ప్రత్యర్థులపై దృష్టి.. చంద్రబాబు తన పర్యటనలో కేవలం పార్టీపరంగానేకాకుండా.. ప్రత్యర్థుల దూకుడు, ఆయా పార్టీలనాయకుల పనితీరును కూడా తెలుసుకుని.. దానికి అనుగుణంగా టీడీపీ నాయకులను సమాయత్తం చేస్తున్నారు. మొత్తంగా చంద్రబాబు.. జన చంద్రబాబుగా మారుతున్నారన్నది టీడీపీ వర్గాల్లో వినిపిస్తున్న మాట.

# ఆంధ్రప్రదేశ్ బిడ్డని అంటున్న అంబానీ కుమారుడు : హార్టీకల్చర్ హబ్ ప్రారంభోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా అనంత్...



హైదరాబాద్ పెన్ పవర్: అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఏర్పాటు చేసిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఇసా) శంకుస్థాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్త అనంత్ అంబానీ ప్రసంగించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముందు సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు మంత్రి లోకేశ్, ఇతర అధికారులతో అనంత్ అంబానీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంత్ అంబానీని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆలింగనం చేసుకుని ఐఎస్ఏ ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.రాయలసీమలో గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరగా, రిలయన్స్ సముఖత వ్యక్తం చేసింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో పంటలను లాభసాటిగా చేసేందుకు రైతులకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చేందుకు ఐఎస్ఏ పనిచేయనుందని చెబుతున్నారు. ఇక ఐఎస్ఏ శంకుస్థాపన నిమిత్తం మదనపల్లె వచ్చిన అనంత్ అంబానీకి అపూర్వ స్వాగతం పలికారు. ఇది చూసి పులకించిపోయిన అనంత్ అంబానీ సభా వేదికపై ఆనందం వ్యక్తం చేశారు. ఇక నుంచి తనను ఆంధ్రప్రదేశ్ బిడ్డగా భావించాలని, రాష్ట్రానికి తాను ఏవిధంగా సేవ చేయగలనో సీఎం చంద్రబాబు తనకు మార్గదర్శనం చేయాలని కోరారు.రాయలసీమలో ఏర్పాటు చేస్తున్న హార్టికల్చర్ హబ్ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని అనంత్ అంబానీ వ్యాఖ్యానించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) తరహాలోనే 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' కూడా అద్భుతంగా ఎదుగుతుందని, దీని ద్వారా అన్నదాతలను తమ కమతాలకే సీఈఓలుగా మారుస్తామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కలలుగన్న 'వికసిత్ భారత్' స్వప్నాన్ని దేశ యువత అంతా కలిసి సాకారం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మదనపల్లె ప్రాంతానికే ప్రత్యేక చరిత్రాత్మక ప్రాధాన్యత ఉందని గుర్తుచేస్తూ.. ఇక్కడే గురుదేవ్ రబీంద్రనాథ్ టాగూర్ జాతీయ గీతాన్ని బెంగాలీ నుంచి ఆంగ్లంలోకి అనువదించారని చెప్పారు.గాంధీజీ సర్వోదయ, అంత్యోదయ స్ఫూర్తితో పాటు లాల్ బహదూర్ శాస్త్రి, అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రధాని నరేంద్ర మోదీల నినాదాల కలయికతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ పనిచేస్తుందని అనంత్ అంబానీ వివరించారు. టెక్నాలజీ సాయంతో రైతుల ఆదాయం పెంచాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఈ మిషన్‌ను చేపట్టారన్నారు. ఏఐ, డ్రోన్లు, రోబోటిక్స్ వంటి అధునాతన సాంకేతికతతో పంటలకు చీడపీడలు సోలకుండా ప్రెసిషన్ ఫార్మింగ్ విధానాన్ని అమలు చేయడానికి ఐఎస్ఏ పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. మదనపల్లె టమాటో రైతులు తమ ఉత్పత్తులను ఎక్కడ, ఎప్పుడు విక్రయించాలో సరైన మార్గదర్శకత్వం చేస్తామన్నారు. రిలయన్స్ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని అన్నదాతలను 'ఉర్జా దాతలు'గా మారుస్తామని అనంత్ అంబానీ వెల్లడించారు. రిలయన్స్ గ్రీన్ బిజినెస్ కింద సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిపారు. దేశ్ సేవా - కిసాన్ సేవా నినాదంతో ముందుకు వెళ్తున్నామని, జామ్‌నగర్‌లో బయో ఎనర్జీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. 'జియో కృషి' యాప్ ద్వారా రైతుల ఇంటి ముంగిటకే అన్ని రకాల సేవలు అందిస్తామన్నారు. పశు సేవా హి ప్రభు సేవా అని నమ్మే వ్యక్తినని పేర్కొంటూ.. హైటెక్ యానిమల్ హస్పెంట్రీ ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పశు సంపదను పెంచుతామని, వంతారా ద్వారా మూగజీవాలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం వల్ల భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ప్రశంసించారు. ఏపీకి సుమారు రూ. 14 లక్షల కోట్ల మెగా ఇన్వెస్ట్‌మెంట్లు వచ్చి, 11 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభించడం రాష్ట్ర ఆర్థిక పురోగతికి నిదర్శనమన్నారు. గ్రామీణ వాణిజ్యం, సుస్థిర గ్రామాల అభివృద్ధికి నేడు పటిష్టమైన పునాది పడిందని, ఈ బృహత్ కార్యంలో రిలయన్స్ తన వంతు సహకారాన్ని నిరంతరం అందిస్తుందని అనంత్ అంబానీ తమ ప్రసంగాన్ని ముగించారు.

# జనసేన వైపు వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలు

**విజయవాడ, అక్టోబరు 2,**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ముఖ్య నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున జనసేన పార్టీ వైపు క్యూ కడుతున్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంపై నమ్మకంతో పాటు, ఏపీ సర్కార్‌లో ఉప ముఖ్యమంత్రిగా ఆయన పెంచుకున్న రాజకీయ గ్రాఫ్ ఈ చేరికలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ప్రతిపక్షం నుంచి నాయకులు వరుసగా వచ్చి చేరుతుండటం వల్ల జనసేనకు రాజకీయంగా కొత్త ఊపు, ఒక బలమైన పొలిటికల్ మూమెంటం లభిస్తోంది. అయితే, ఈ చేరికలు పార్టీని నిజంగా ఒక ప్రధాన ప్రత్యామ్నాయ శక్తిగా మారుస్తాయా? లేక కేవలం తాత్కాలిక హడావుడికే పరిమితమవుతాయా ? ఏ రాజకీయ పార్టీకైనా నాయకులు, కేడర్ వరుసగా రావడం అనేది ప్రజాక్షేత్రంలో సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తుంది. వైఎస్సార్‌సీపీ నుంచి నేతలు జనసేనలోకి రావడం ద్వారా రాష్ట్రంలో భవిష్యత్తు జనసేనదే అన్న అభిప్రాయం ప్రజల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ బలపడుతోంది. ఇది పార్టీ ఇమేజ్‌ను పెంచడానికి, ద్వితీయ శ్రేణి కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి ఉపయోగపడుతుంది. ఈ చేరికల వల్ల రాజకీయ మూమెంటం వచ్చినప్పటికీ, జనసేన ప్రస్తుతం టిడిపి-జనసేన-బీజేపీ అధికార కూటమి లో భాగంగా ఉంది. ఒక పార్టీ అధికార కూటమిలో ఉంటూ సొంతంగా ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని, స్వతంత్ర ప్రత్యామ్నాయ శక్తిని ఆక్రమించడం సాధ్యం కాదు. ప్రభుత్వం సాధించే విజయాల్లో భాగస్వామ్యంతో పాటు, ప్రభుత్వ వ్యతిరేకత వస్తే దాని ప్రభావం కూడా జనసేనపై పడుతుంది. అందువల్ల ఎంతమంది నాయకులు చేరినా, కూటమి పరిధిలోనే పవన్ కళ్యాణ్ రాజకీయం చేయాల్సి ఉంటుంది.ఎంతమంది వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యేలు , దిగ్గజ నాయకులు జనసేన కండువా కప్పుకున్నా, ఎన్నికల సమయానికి వచ్చేసరికి పొత్తుల ధర్మం ప్రధాన అడ్డంకిగా మారుతుంది. కూటమి ఒప్పందం ప్రకారం జనసేనకు పరిమిత సంఖ్యలోనే స్థానాలు దక్కే అవకాశం ఉంటుంది. దాంతో, కొత్తగా చేరిన సీనియర్ నేతలందరికీ టికెట్లు కేటాయించడం పవన్ కళ్యాణ్‌కు కత్తిమీద సాములా మారుతుంది. టికెట్లు దక్కని నాయకులు మళ్లీ అసంతృప్తికి గురై పార్టీ మారే లేదా తిరుగుబాటు చేసే ప్రమాదం కూడా ఉంది. జనసేనలో ఈ చేరికలు పూర్తి స్థాయిలో ఉపయోగపడాలంటే, ఆ పార్టీ భవిష్యత్తులో కూటమి నుంచి బయటకు వచ్చి ఒంటరిగా పోటీ చేసే పరిస్థితి కి ఎదగాలి. కూటమికి అతీతంగా, రాష్ట్రంలో ముఖ్యమంత్రి పీఠం లక్ష్యంగా జనసేన ఒక స్వతంత్ర రాజకీయ శక్తిగా మారినప్పుడే ఈ నేతల చేరికలు నిజమైన సీట్లుగా, ఓట్లుగా మారతాయి. లేకపోతే, టీడీపీ కేటాయించే కొన్ని సీట్లతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుంది.మరో కీలకమైన అంశం ఏంటంటే.. మొదటి నుంచీ పవన్ కళ్యాణ్ వెంట ఉండి, పార్టీ కోసం కష్టపడిన జనసైనికులు ,
సిద్ధాంతపరమైన కార్యకర్తలు ఉన్నారు. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ నుంచి వస్తున్న నాయకులు ఎక్కువ భాగం అధికారంలో ఉండగా ప్రయోజనాలు పొందినవారే. అకస్మాత్తుగా పార్టీలోకి వచ్చిన కొత్త నాయకులకు ప్రాధాన్యత ఇస్తే, పాత కేడర్‌లో అసంతృప్తి రగిలే అవకాశం ఉంది. ఈ పాత-కొత్త నేతల మధ్య సమన్వయం కుదర్చడం జనసేన అధిష్టానానికి పెద్ద పరీక్షగా మారనుంది వైఎస్సార్‌సీపీ నుంచి జనసేనలోకి వరుస చేరికలు పార్టీ వృద్ధికి మంచి సంకేతమే అయినా, అది కేవలం పొలిటికల్ మూమెంటం వరకే పరిమితమవుతుంది. పవన్ కళ్యాణ్ తన పొత్తుల వ్యూహాన్ని, భవిష్యత్ రాజకీయ ప్రణాళికను స్పష్టంగా రూ పొందించుకుంటే తప్ప, ఈ నాయకుల బలం సీట్ల రూపంలోకి మారడం కష్టం. కూటమి పరిమితులను దాటుకొని జనసేన తన సొంత జెండాపై ఏ మేర అధికారాన్ని డిమాండ్ చేయగలదనే దానిపైనే ఈ చేరికల అసలు ఫలితం ఆధారపడి ఉంటుంది.

# పేర్ని నానికి దారెటు...

**విజయవాడ, అక్టోబరు 2, పెన్ పవర్: :** మచిలీపట్నం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి పేర్ని నాని ప్రదర్శించిన అసహనం, ఆయన చేసిన వ్యాఖ్యలు నానిలో ఆశలు అడుగంటిపోయిన తీరును స్పష్టం చేస్తోంది. గత ఐదేళ్ల పాలనలో సొంత సామాజిక వర్గానికి, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయలేదనే విమర్శలు క్షేత్రస్థాయి నుంచి బలంగా వినిపిస్తూండటంతో ఆయన తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. సమావేశంలో నిలదీతలు ఎదురవడంతో, ఎమ్మెల్యేలకు కులాలు ఏంట్రా? అంటూ ఆయన చేసిన తీవ్ర వ్యాఖ్యలు సొంత పార్టీ వర్గాల్లోనే చర్చకు దారితీశాయి.సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో సామాజిక సమీకరణాలను బలంగా ఉపయోగించుకున్న నాయకుడే ఇప్పుడు ఎమ్మెల్యేలకు కులాలేంటి అని మాట్లాడాల్సి రావడం వెనుక ఉన్న నైరాశ్యాన్ని చూపిస్తోంది. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మచిలీపట్నంలో కాపు సామాజిక వర్గానికి గానీ, క్షేత్రస్థాయి కార్యకర్తలకు గానీ ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత దక్కలేదనే అసంతృప్తి కేడర్‌లో నెలకొంది. దానికి సమాధానం చెప్పలేక, భావోద్వేగపూరిత వ్యాఖ్యలతో కార్యకర్తల గళాన్ని అణచివేసే ప్రయత్నం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సొంత కేడర్ నుంచి వచ్చిన ప్రశ్నల నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రస్తుత మంత్రి కొల్లు రవీంద్రపై ఆరోపణలు గుప్పించారన్న విమర్శలు వస్తున్నాయి. టీడీపీలో పదవులు అమ్ముకుంటున్నారని, తాను మాత్రం కష్టపడిన వారికే గుర్తింపునిచ్చానని పేర్ని నాని చెప్పుకొచ్చినప్పటికీ, అది ప్రత్యర్థిపై నెపం నెట్టే ప్రయత్నంగానే కనిపిస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. స్థానికంగా టీడీపీ కూటమి బలంగా పుంజుకోవడం, మంత్రిగా కొల్లు రవీంద్ర దూకుడు ప్రదర్శిస్తుండటంతో వైసీపీ నేతలు ఆత్మరక్షణలో పడ్డారనే సంకేతాలు ఈ సమావేశం ద్వారా స్పష్టమయ్యాయి.ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తన కుమారుడు పేర్ని కిట్టు ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోవడం కూడా నానిని మరింత ఇబ్బందికి గురిచేస్తోందనే చర్చ నడుస్తోంది. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత నియోజకవర్గంలో పార్టీ కేడర్‌ను సమన్వయం చేయడంలో నాయకత్వం విఫలమవుతోందని కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమావేశంలో పేర్ని నాని వ్యవహరించిన తీరు భవిష్యత్ రాజకీయాలపై చేతులెత్తేసిన భావనను కలిగిస్తోందని, నియోజకవర్గంలో పట్టు నిలుపుకోవడం వైసీపీకి పెను సవాలుగా మారిన సూచనలు కనిపిస్తున్నాయి.



# గ్రేటర్ ఎన్నికలపై ఆచితూచి అడుగులు

**హైదరాబాద్, అక్టోబరు 2, ( పెన్ పవర్:** ఖైరతాబాద్ శాసనసభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. సుప్రీంకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ ఉపఎన్నికల కౌంట్‌డౌన్ ప్రారంభం కాగా, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలల వ్యవధిలోనే ఇక్కడ ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. అయితే ఖైరతాబాద్‌తో పాటు విస్తృతమైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాప్తంగా స్థానిక సమరానికి ఎందుకు ముహూర్తం ఖరారు కావడం లేదనేది ఇప్పుడు హైదరాబాద్ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చగా మారింది. జీహెచ్‌ఎంసీ పాలకమండలి పదవీకాలం ఫిబ్రవరిలోనే ముగిసినప్పటికీ, ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల వైపు వేగంగా అడుగులు వేయకపోవడం వెనుక పలు రాజకీయ, పరిపాలనాత్మక కారణాలు ఉన్నాయి.గ్రేటర్ పాలనను మరింత వేగవంతం చేసేందుకు జీహెచ్‌ఎంసీని మూడు మున్సిపల్ కార్పొరేషన్లు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరిగా విభజించారు. ఈ విభజన తదుపరి పునర్విభజన , వార్డుల సంఖ్య పెంపు, బీసీ రిజర్వేషన్లపై కోర్టుల్లో నడుస్తున్న వివాదాలు ప్రభుత్వం ముందుకు రాకుండా అడ్డంకిగా మారాయి. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఎలాగూ తప్పదు కాబట్టి, అదే ఊపులో గ్రేటర్ ఎన్నికలను కూడా నిర్వహించి ముగించేస్తే ఒక పని అయిపోతుందనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, కాంగ్రెస్ నాయకత్వం మాత్రం అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. నిజానికి గ్రేటర్ పరిధిలో ఇప్పటివరకు జరిగిన రెండు అసెంబ్లీ ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. ఈ వరుస విజయాలు అధికార పార్టీకి మంచి మైలేజ్ ఇచ్చాయనడంలో సందేహం లేదు. అయినప్పటికీ గ్రేటర్ కార్పొరేషన్ స్థానిక పోరు విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎందుకు సందేహిస్తోంది? మొదటిది, అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఉపఎన్నికల సరళి వేరు, మున్సిపల్ వార్డు స్థాయి ఎన్నికల సరళి వేరు. కార్పొరేటర్ల స్థాయి పోరులో స్థానిక సమస్యలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, మూసీ పునరుజ్జీవన పథకం వల్ల ప్రభావితమైన నిర్వాసితుల అసంతృప్తి నేరుగా ఓటింగ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కొన్ని ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు గ్రేటర్ పరిధిలోని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాల్లో కొంత కలకలం రేపాయి. ఈ పరిస్థితుల్లో ముందస్తుగా గ్రేటర్ ఎన్నికలకు వెళ్తే అది ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలకు కలిసివస్తుందేమోననే భయం కాంగ్రెస్ స్థానిక నేతల్లో ఉందనే ప్రచారం ఉంది.రెండవది, కాంగ్రెస్‌కు హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న బలమైన కేడర్ కొరత. గతంలో ఎంఐఎం, బీఆర్ఎస్‌లకు గ్రేటర్‌లో పక్కా యంత్రాంగం ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి కొంతమంది విలీనమైనప్పటికీ, వార్డు స్థాయిలో 300 వార్డుల పరిధిలో సరైన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవడం కాంగ్రెస్‌కు ఐక్యతాపరంగా పెద్ద సవాలుగా మారనుంది. పార్టీ అంతర్గత విభేదాలు బయటపడితే గ్రేటర్ గెలుపుపై ప్రభావం పడుతుందనే యోచనలో నాయకత్వం ఉంది. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం కాంగ్రెస్‌కు లిట్మస్ టెస్ట్‌గా మారబోతోంది. ఒకవేళ ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ , కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధిస్తే, ఆ పొలిటికల్ వేవ్‌ను వాడుకుని తక్షణమే గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. అప్పటివరకు న్యాయస్థానాల్లో ఉన్న లీగల్ అడ్డంకులను క్లియర్ చేసి, వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.రాబోయే 3 నుంచి 4 నెలల్లో ఖైరతాబాద్ ఉపఎన్నికతో పాటు గ్రేటర్ సమరంపై రేవంత్ రెడ్డి సర్కార్ ఒక స్పష్టమైన నిర్ణయానికి రాక తప్పదు.

# గులాబీ కోటలను బద్దలు కొడతారా..

**కరీంనగర్, అక్టోబరు 2, పెన్ పవర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయ కంచుకోటగా భావించే సిరిసిల్ల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన అధికారిక అభివృద్ధి కార్యక్రమాలు, రాజకీయ బహిరంగ సభ మార్పు సంకేతాలు ఇచ్చింది. అధికారంలో ఉన్న పార్టీ నిర్వహించే ఏ సభకైనా యంత్రాంగం, నిధుల అండతో జనాన్ని సమీకరించడం సహజమే అయినప్పటికీ.. సిరిసిల్ల సభకు తరలివచ్చిన జనసందోహంలో ఒక ఆర్గానిక్ ఉత్సాహం కొట్టొచ్చినట్లు కనిపించింది. బలవంతపు తరలింపులకు, స్వచ్ఛందంగా తరలివచ్చే ప్రజా స్పందనకు మధ్య ఉండే విభజన రేఖ ఈ సభలో స్పష్టంగా రుజువైంది. కేటీఆర్‌కు ఎదురేలేదని భావించిన స్వంత గడ్డపైనే ఇంతటి భారీ స్థాయిలో కాంగ్రెస్ బలప్రదర్శన విజయవంతం కావడం గులాబీ శిబిరాన్ని ఆత్మరక్షణలోకి నెట్టింది.తెలంగాణ ఉద్యమ కాలం నుంచి సుదీర్ఘంగా ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్‌పై స్థానికంగా యాంటీ-ఇన్‌కంబెన్సీ నెమ్మదిగా బలపడుతోందన్న సంకేతాలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఉద్యమ సెంటిమెంట్ పూర్తిగా కనుమరుగైపోవడంతో.. ప్రజలు ఇకపై కేవలం భావోద్వేగాల ఆధారంగా కాకుండా, క్షేత్రస్థాయి పాలన, నేత అందుబాటులో ఉండే తీరు, చేనేత-రైతు సంక్షేమ హామీల అమలు ఆధారంగానే తమ రాజకీయ తీర్పులను నిర్ణయించే వాస్తవికతలోకి వచ్చారు. గత పదేళ్లలో ఐటీ హబ్‌లు, హైటెక్ మౌలిక వసతుల పేరిట జరిగిన ప్రచారం క్షేత్రస్థాయి సామాన్యుల జీవితాలను ఎంతవరకు మార్చిందనే ప్రశ్నలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ బాధితుల సమస్యలు, నేతన్నల ఆత్మహత్యల నివారణలో గత ప్రభుత్వ వైఫల్యాలు ఇప్పటికీ పచ్చిగానే ఉండటం స్థానిక అసంతృప్తికి ఆజ్యం పోస్తోంది.ఈ ప్రజా వ్యతిరేకత కేవలం అసెంబ్లీ సభతోనే మొదలుకాలేదు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనే దీనికి స్పష్టమైన సంకేతాలు కనిపించాయి. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న సిరిసిల్ల అసెంబ్లీ సెగ్మెంట్‌లో బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కు భారీ మెజారిటీ లభించడం కేటీఆర్ రాజకీయ ఆధిపత్యానికి పడిన మొదటి గట్టి ఎదురుదెబ్బ. బండి సంజయ్‌కు 73 వేల ఓట్లు వస్తే , బీఆర్ఎస్ అభ్యర్థికి 65వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. కేటీఆర్ తన సొంత ఇలాకాలోనే ఆధిక్యాన్ని కాపాడుకోలేకపోయారన్న నిజం.. ఓటర్ల మైండ్‌సెట్ మారిపోయిందనడానికి తిరుగులేని ఆధారంగా నిలిచింది. ఒకప్పుడు బీఆర్ఎస్‌కు ఏకపక్ష మద్దతు ఇచ్చిన ఓటర్లు క్రమంగా బీజేపీ వైపు మొగ్గు చూపడం ప్రారంభించగా.. ఇప్పుడు ఆ రాజకీయ శూన్యంలోకి కాంగ్రెస్ వేగంగా చొచ్చుకువెళ్లేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేస్తున్న ఎత్తుగడలు సిరిసిల్ల రాజకీయాలను మునుపటి కేటీఆర్ వర్సెస్ ఇతరులు స్థాయి నుంచి మార్చి, కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ ప్రధాన పోరుగా తీర్చిదిద్దే దిశగా సాగుతున్నాయి. గత లోక్ సభ ఎన్నికల ఫలితాలతో రెండో స్థానానికి వెళ్లిన బీఆర్ఎస్‌ను పూర్తిగా మూడో స్థానానికి పరిమితం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని, సంక్షేమ పథకాలను రేవంత్ సిరిసిల్లాపై కేంద్రీకరిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, స్థానిక వర్గాలకు భరోసా ఇస్తూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలమైన సంస్థాగత పునాదులను ఏర్పాటు చేస్తోంది. ఈ సభ ద్వారా రేవంత్ రెడ్డి వేసిన తొలి అడుగు భవిష్యత్తులో మరింత దూకుడుగా మారనుందని, కేటీఆర్‌ను ఆయన సొంత గడ్డపైనే రాజకీయంగా కట్టడి చేసేందుకు కాంగ్రెస్ దీర్ఘకాలిక వ్యూహంతో ముందుకు వెళ్తోందని స్పష్టమవుతోంది.

# 2027 ప్రపంచకప్‌కు పాండ్యా కీలకం.. ఫిట్‌గా ఉంచడమే అసలు సవాల్: గంగూలీ

నితీశ్ రెడ్డి ప్రత్యామ్నాయంగా ఉండొచ్చన్న గంగూలీ

జడేజా కూడా మరో ఆప్షన్ అన్న మాజీ కెప్టెన్

సీమింగ్ ఆల్‌రౌండర్ అవసరమన్న గంగూలీ

తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో ఆడడం మంచిదేనని వ్యాఖ్య

దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** 2027 వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలంటే ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కీలకమని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నాడు. అతడిని పూర్తిగా ఫిట్‌గా ఉంచి, ప్రపంచకప్‌కు సిద్ధం చేయడం హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ముందున్న ప్రధాన సవాల్ అని పేర్కొన్నాడు. 2027 ప్రపంచకప్ అక్టోబర్ 2 నుంచి నవంబర్ 21 వరకు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలో జరగనుంది. పాండ్యా ఇప్పటికే 2019, 2023 ప్రపంచకప్‌ల్లో భారత్ తరపున ఆడాడు. 2023లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా చీలమండ గాయం కావడంతో టోర్నీకి దూరమయ్యాడు. "ప్రపంచకప్‌లో భారత జట్టు సమతూకానికి హార్దిక్ చాలా ముఖ్యం. అతడిని మైదానంలో ఫిట్‌గా ఉంచడం గంభీర్, టీమ్ ముందున్న పెద్ద సవాల్. అతడు తగినంత క్రికెట్ ఆడటం లేదు. ఒకవేళ హార్దిక్ అందుబాటులో లేకపోతే నితీశ్ రెడ్డి తర్వాతి ప్రత్యామ్నాయం. కానీ నితీశ్‌ను హార్దిక్‌కు ప్రత్యామ్నాయంగా చూడాలంటే అప్పటివరకు అతడు వరుసగా క్రికెట్ ఆడాలి" అని గంగూలీ జియోస్టార్‌తో అన్నాడు. రవీంద్ర జడేజా కూడా మరో ప్రత్యామ్నాయమని గంగూలీ పేర్కొన్నాడు. అయితే దక్షిణాఫ్రికాలో అక్టోబర్‌లో జరిగే ప్రపంచకప్‌లో సీమింగ్ ఆల్‌రౌండర్ అవసరం ఉంటుందని వివరించాడు. భారత టాప్-5 బ్యాటర్లలో ఎవరూ బౌలింగ్ చేయకపోవడంతో ఐదు లేదా ఆరో బౌలింగ్ ఆప్షన్‌ను ఎక్కడి నుంచో తీసుకురావాల్సి ఉంటుందని చెప్పాడు. భారత్ తన తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో ఆడనుండటంపైనా గంగూలీ స్పందించాడు. తొలి మ్యాచ్‌లోనే బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవడం మంచిదేనన్నాడు. రెండో దశలో దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్ కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పాడు. సొంత గడ్డపై జరిగే ప్రపంచకప్‌కు దక్షిణాఫ్రికా బలమైన జట్టుతో వస్తుందని పేర్కొన్నాడు. మాజీ వికెట్‌కీపర్ పార్థివ్ పటేల్ కూడా షెడ్యూల్‌పై స్పందించాడు. ఆరంభంలోనే రెండు కఠినమైన మ్యాచ్‌లు ఆడటం ద్వారా జట్టు కాంబినేషన్‌ను పరీక్షించుకోవచ్చని, కీలక ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఫామ్, వర్క్‌లోడ్‌ను అవసరానికి తగ్గట్టు నిర్వహించవచ్చని చెప్పాడు.

# ఆసియా క్రీడల్లో భారత్ కు మరో స్వర్ణం.. 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మహిళల హాకీ టీమ్

- ఆసియా గేమ్స్ మహిళల హాకీలో భారత్‌కు స్వర్ణ పతకం
- ఫైనల్లో చైనాపై 1-0 తేడాతో ఉత్కంఠభరిత విజయం
- 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించిన భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత మహిళల హాకీ జట్టు అద్భుతం చేసింది. ఏళ్ల తరబడి ఊరిస్తున్న ఆసియా గేమ్స్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. ఏకంగా 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ శుక్రవారం జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడింది. ఈ చారిత్రాత్మక విజయంతో భారత క్రీడా ప్రపంచంలో సంబరాలు అంబరాన్నంటాయి. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు 1-0 తేడాతో చైనాపై గెలుపొందింది. ఆట తొలి క్వార్టర్‌లోనే లాల్‌రెమ్‌సియామి హ్మర్జోతే అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేసి భారత్‌కు ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత చైనా గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, భారత రక్షణ శ్రేణి గోడలా నిలిచింది. ముఖ్యంగా, గోల్ కీపర్ సవితా పూనియా ఒక కీలకమైన పెనాల్టీ స్ట్రోక్‌ను అడ్డుకుని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. చివరి నిమిషం వరకు ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత అమ్మాయిలు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. భారత మహిళల హాకీ జట్టుకు ఆసియా క్రీడల్లో ఇది రెండో స్వర్ణం మాత్రమే. చివరిసారిగా 1982లో న్యూఢిల్లీలో జరిగిన ఆసియా గేమ్స్‌లో భారత్ స్వర్ణం సాధించింది. మళ్లీ ఇన్నేళ్లకు ఆ ఘనతను పునరావృతం చేసింది. ఈ విజయంతో భారత జట్టు 2028లో జరగనున్న లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించడం మరో విశేషం. ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఫైనల్‌కు ముందు సెమీఫైనల్లో దక్షిణ కొరియాపై 2-0 తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ చారిత్రాత్మక విజయంపై క్రీడా లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. కాగా, తాజా స్వర్ణంతో ఈ ఆసియా క్రీడల్లో భారత్ బంగారు పతకాల సంఖ్య 16కి పెరిగింది.

# 30 నిమిషాల్లోనే మూడు గోల్డ్ మెడల్స్.. ఆసియా క్రీడల్లో దుమ్మురేపిన భారత బాక్సర్లు, రెజ్లర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్ వేదికగా జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత రెజ్లర్లు, బాక్సర్లు దుమ్మురేపుతున్నారు. రెజ్లింగ్, బాక్సింగ్ విభాగాల్లో శుక్రవారం (అక్టోబర్ 2) 30 నిమిషాల వ్యవధిలోనే భారత్?కు? మూడు స్వర్ణ పతకాలు లభించాయి. బాక్సింగ్‌లో అంకుష్, పర్వీన్, రెజ్లింగ్‌లో సుజీత్ కల్కల్ ముగ్గురు గోల్డ్ మెడల్స్ సాధించారు. దీంతో ఆసియా క్రీడల్లో భారత్ స్వర్ణ పతకాల సంఖ్య 15కు చేరింది. ఓవరాల్?గా 75 పతకాలతో పాయింట్ల పట్టికలో ఇండియా స్థానానికి చేరుకుంది.

**అంకుష్ , పర్వీన్ పసిడి పంచ్**

2026 ఆసియా క్రీడల్లో భారత బాక్సర్లు అంకుష్ పంఘల్, పర్వీన్ హూడా పసిడి పంచ్ విసిరారు. శుక్రవారం (అక్టోబర్ 2) జరిగిన ఫైనల్స్?లో అద్భుతమైన ప్రదర్శనతో ఇద్దరు గోల్డ్ మెడల్స్ సాధించారు. మహిళల 65 కేజీల విభాగంలో చైనీస్ తైపీకి చెందిన చెన్ నిన్ చెన్‌పై పర్వీన్ హూడా థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. ప్రత్యర్థిపై పంచుల వర్షం కురిపించిన పర్వీన్ 3-2 తేడా పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది.

తద్వారా ఆసియా క్రీడల చరిత్రలో బాక్సింగ్ విభాగంలో స్వర్ణం సాధించిన మూడో భారతీయ మహిళా అథ్లెట్‌గా పర్వీన్ రికార్డ్ సృష్టించింది. పురుషుల 85 కేజీల విభాగంలో పోటీపడ్డ భారత బాక్సర్ అంకుష్ పంఘల్ పసిడి పతకం సాధించాడు. ఫైనల్స్?లో కొరియా బాక్సర్ ను చిత్తుచిత్తుగా ఓడించాడు. 4-0 తేడాతో ఫైనల్ ను ఏకపక్షం చేసి బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడు.

**సుజీత్ కల్కల్ పసిడి పట్టు**

ఆసియా క్రీడల్లో భారత యువ రెజ్లర్ సుజీత్ కల్కల్ చారిత్రాత్మక విజయం సాధించాడు. వీరోచిత పోరాటంతో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. పురుషుల ఫ్రీస్టైల్ 65 కేజీల ఫైనల్స్?లో తజికిస్తాన్‌కు చెందిన అబ్దుల్‌మహ్‌జిద్ కుదీవ్?తో సుజీత్ పోటీపడ్డాడు. ఈ ఫైనల్ పోరు చివరి వరకు హోరాహోరీగా సాగింది. ఒక దశలో 2-9 పాయింట్లతో వెనుకబడ్డాడు. దీంతో భారత్ రెజ్లర్ ఓటమి ఖాయం అనుకున్నారు అంతా. కానీ సుజీత్ మాత్రం నిరాశ పడలేదు. ధైర్యంగా పోరాటం కొనసాగించాడు. సెకండ్ రౌండ్‌లో చెలరేగి ఆడుతూ వరుసగా 8 పాయింట్లు సాధించి 10-9 తేడాతో థ్రిల్లింగ్ విజయాన్ని అందుకుని పసిడి పతకాన్ని సాధించాడు. ప్రస్తుత ఆసియా క్రీడల్లో రెజ్లింగ్ విభాగంలో భారత్‌కు ఇదే తొలి స్వర్ణ పతకం కావడం విశేషం.

# మూడు భారీ యాక్షన్ బ్లాక్స్ తో డ్రాగన్ ఎక్కడికో!







యంగ్ టైగర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం -డ్రాగన్- పై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. ప్రశాంత్ నీల్ సినిమాలంటేనే విజువల్ వండర్స్, ఎమోషనల్ డెప్త్, గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ ఎపిసోడ్స్ అదిరిపోతాయి. తాజాగా -డ్రాగన్- విషయంలో నీల్ అంతకంటే రెట్టింపు స్థాయిలో యాక్షన్ ప్లాన్ చేసినట్లు వినిపిస్తోంది. ఈ సినిమా కేవలం యాక్షన్ ఎంటర్‌టైనర్‌లా కాకుండా హాలీవుడ్ స్థాయి సాంకేతిక విలువలతో విజువల్ విందుగా మలచడానికి నీల్ అండ్ టీమ్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రత్యేకంగా డిజైన్ చేసిన మూడు ప్రధాన యాక్షన్ బ్లాక్స్ సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయట. జైలు నేపథ్యంతో వచ్చే జైల్ పార్కర్ ఫైట్, అత్యంత ఉత్కంఠభరితంగా సాగే 'జిటిసి కాళీమాత దగ్గర వచ్చే ఫైట్', రోమాలు నిక్కబొడుచుకునేలా చేసే 'బ్లడ్ ఫైట్ ఎపిసోడ్స్' ప్రేక్షకులకు అసలైన సినిమాటిక్ కిక్‌ను ఇవ్వబోతున్నాయంటున్నారు. ఇది సాధారణ ఫైట్లలా కాకుండా ప్రతి యాక్షన్ సీక్వెన్స్‌కు బలమైన భావోద్వేగ నేపథ్యం ఉండేలా ప్రశాంత్ నీల్ సీన్స్ సిద్ధం చేసినట్లు చెబుతున్నారు. ఈ మూడు భారీ యాక్షన్ బ్లాక్‌లు సినిమా రన్‌టైమ్‌లో కీలక మలుపులుగా నిలుస్తాయట. కథను పరుగులు పెట్టించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సమాచారం. సినిమాలో వచ్చే మొదటి ప్రధాన యాక్షన్ బ్లాక్ అయిన జైల్ పార్కర్ ఫైట్ గురించి ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. అత్యంత క్లిష్టమైన సెట్టింగుల మధ్య, భారీ హంగులతో తెరకెక్కించిన ఈ ఫైట్ సీక్వెన్స్ సినిమాలో హైలైట్‌గా నిలవనుంది. ఎన్టీఆర్ స్క్రీన్ ప్రెజెన్స్, ఆయన బాడీ లాంగ్వేజ్‌కు తగినట్లుగా ప్రశాంత్ నీల్ ఈ ఫైట్‌ను అత్యంత సహజంగా డిజైన్ చేశారట. ఈ ఎపిసోడ్‌లో ఎన్టీఆర్ చూపించే ఇంటెన్సిటీ, యాక్షన్ కొరియోగ్రఫీ ప్రేక్షకులను సీట్లలో కదలకుండా కట్టిపడేయడం ఖాయమని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఇక రెండో కీలక ఘట్టమైన -జిటిసి కాళీమాత దగ్గర వచ్చే ఫైట్- ఈ చిత్రంలోనే అత్యంత శక్తివంతమైన ఎపిసోడ్‌గా నిలవబోతోందిట. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్స్, ఆర్ట్ డిపార్ట్‌మెంట్ సృష్టించిన మ్యాజిక్ కలగలిపి ఈ ఫైట్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లనున్నాయంటున్నారు. కాళీమాత ప్రాంగణం నేపథ్యంలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌లో ఎన్టీఆర్ మాస్ అండ్ రౌద్ర రూపం ప్రేక్షకులకు పూనకాలు తెప్పించడం పక్కా అంటున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ ఎలివేషన్స్, కెమెరా యాంగిల్స్ ఈ ఫైట్‌ను మరో స్థాయికి చేర్చనున్నాయి. థియేటర్లలో ఈ సీన్ వచ్చే సమయంలో ఫ్యాన్స్ ఇచ్చే రెస్పాన్స్ ఊహకందనట్లు ఉంటుందంటున్నారు. ఈ చిత్రంలోని మూడు ప్రధాన యాక్షన్ బ్లాక్స్‌లో అత్యంత క్రూరమైన, భావోద్వేగంతో కూడినదిగా చెబుతున్న -బ్లడ్ ఫైట్ ఎపిసోడ్- సినిమాకే అసలైన హైలైట్‌గా నిలవనుంది. కథను క్లైమాక్స్ మలుపు వైపు తిప్పే ఈ ఘట్టంలో యాక్షన్ పోరాటంలా కాకుండా ఒక సర్వైవల్ వార్ లా సాగుతుందిట. ప్రశాంత్ నీల్ తనదైన శైలిలో రక్తపుటేరులు పారేలా ప్రతి ఫ్రేమ్‌లోనూ ఇంటెన్సిటీ మిస్ కాకుండా ఎపిసోడ్‌ను డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ నటన ఈ ఫైట్‌కు ప్రాణం పోస్తుందని, వెండితెరపై ఈ విజువల్ వండర్ చూస్తున్నప్పుడు ప్రేక్షకులు మైమరచిపోవడం ఖాయమనే మాట బలంగా వినిపిస్తోంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com